అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :210 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 03 - ఫబ్రవరి - 2026

## వెనెజువెలా చమురు కొనుగోలుకు భారత్ సిద్ధం!



"చమురు విషయంలో ఒప్పందం కుదుర్చుకోవడానికి మేము చైనాను స్వాగతిస్తున్నాం,

భారత్ ఇకపై ఇరాన్ నుంచి కాకుండా వెనెజువెలా నుంచి చమురును దిగుమతి చేసుకుంటుంది.

న్యూయార్క్: వెనెజువెలా నుంచి చమురు దిగుమతులకు భారత్ ముందుకొచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వెనెజువెలాకు చైనా ఇచ్చిన అప్పును తిరిగి చమురు రూపంలో పొందనుందా.. అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ "చమురు విషయంలో ఒప్పందం కుదుర్చుకోవడానికి మిగతా..2లో

## ఇరాన్‌పై దాడి చేస్తే 'ప్రాంతీయ యుద్ధం'



ఖమేనీ హెచ్చరిక

ఈయూ దేశాల సైన్యాలన్నీ ఉగ్రసంస్థలే!

దుబాయ్: అమెరికా తమపై దాడికి పాల్పడితే అది పశ్చిమాసియాలో ప్రాంతీయ యుద్ధానికి దారితీస్తుందని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హెచ్చరించారు. "మేం యుద్ధ ప్రేరేపకులం కాదు. కానీ తమపై దాడికి పాల్పడేవారికి ఇరాన్ గట్టిగా సమాధానం చెబుతుంది" అని ఖమేనీ అన్నారు. యుద్ధనౌకలను ట్రంప్ యంత్రాంగం రంగంలోకి దించాక ఖమేనీ ఇంత సూటిగా అమెరికాను హెచ్చరించడం ఇదే ప్రథమం. అయితే అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై బలప్రయోగం చేస్తారా లేదా అన్నది ఇంకా ఇదమిత్థంగా తేలలేదు. ఇరాన్ తమతో చర్చలకు సిద్ధమవుతోందంటున్న ట్రంప్, టెహ్రాన్ అనుసరిస్తున్న అణ్వాయుధ విధానం వల్ల తలెత్తుతున్న సమస్యను కూడా తానే పరిష్కరిస్తానని అంటున్నారు. మిగతా..2లో

## బొగ్గు గనులను ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించడం లేదన్న తమిళనాడు ఎంపీ



- 2015 ఆగస్ట్ 31న తెలంగాణ విద్యుత్ సంస్థకు కేటాయించినట్లు వెల్లడి
- రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తాడిచెర్ల కోల్ బ్లాక్ గురించి స్పందించిన కేంద్రమంత్రి

హైదరాబాద్ : తాడిచెర్ల-1 బొగ్గు గనుల విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. 2015 ఆగస్ట్ 31న తెలంగాణ విద్యుత్ సంస్థకు దీనిని కేటాయించినట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాజ్యసభలో వెల్లడించారు. మిగతా..2లో

## రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

- బడ్జెట్‌పై ఉప ముఖ్యమంత్రి భట్టి ధ్వజం
- 'మూసీ', మెట్రో విస్తరణకు ఏమీ ఇవ్వలేదు
- బయోఫార్మా, సెమీ కండక్టర్ పరిశ్రమలూ గుర్తుకురాలేదని వ్యాఖ్య



హైదరాబాద్: వికసిత్ భారత్ లక్ష్యాలను చేరడానికి బడ్జెట్‌లో ప్రోత్సాహం ఇవ్వాల్సింది పోయి పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. సంక్షేమంపై కేంద్రం దృష్టి సారించలేదని...ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి ఏమీ చేయలేదని ఆరోపించారు. ఉపాధి హామీ పథకానికి పూర్తిగా తూట్లు పొడవడం వల్ల గ్రామీణ పేదలకు నష్టం జరుగుతుందని విమర్శించారు. ఆదివారం ప్రజాభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. "తెలంగాణ కోసం బడ్జెట్‌లో ఏదైనా ఉంటుందని ఆశపడ్డాం. సీఎంతో సహా మంత్రులమంతా ఎంపీల బృందంతో ప్రధానిని, కేంద్ర మంత్రులను కలిశాం. మూసీ పునరుజ్జీవం, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), మెట్రో విస్తరణ వంటి ప్రాజెక్టులకు నిధులిస్తారనుకున్నాం.. ఏమీ ఇవ్వలేదు. బయోఫార్మా రంగంలో అయినా కేంద్రానికి తెలంగాణ గుర్తుకు రావాలి కదా. సెమీ కండక్టర్ పరిశ్రమకూ మొండిచేయి చూపారు.

### మరోసారి ప్రధానిని కలుస్తాం

రైజింగ్ తెలంగాణ నినాదంతో ప్రపంచంతో పోటీపడాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే కేంద్రం ప్రోత్సహించకుండా నిర్లక్ష్యం చూపుతోంది. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు న్యాయం చేయాలని రాష్ట్ర ఎంపీలంతా పార్టీలకు అతీతంగా మరోసారి ఆర్థికశాఖ మంత్రి, ప్రధానిని కలసి అడగాలని ప్రభుత్వం భావిస్తోంది. జీఎస్‌డీపీలో ఆర్థిక ద్రవ్యలోటు పరిమితిని మిగతా..2లో

## మళ్లీ ఉద్యమ రోజులు గుర్తుకొచ్చాయి




రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు కదిలారని

రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్: కేసీఆర్‌కు సిట్ నోటీసులను నిరసిస్తూ ఆదివారం రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు కదిలారని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. మళ్లీ ఉద్యమ రోజులు గుర్తుకొచ్చాయని చెప్పారు. పార్టీ క్యాడర్‌కు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో పాలనా వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని కేటీఆర్ అన్నారు. మిగతా..2లో

## చీరపై కాదు బడ్జెట్‌పై దృష్టి పెట్టండి ఇదే ప్రశ్న వారిని అడిగేవారా



- బడ్జెట్ వేళ తన చీర గురించి చర్చ జరగడంపై నిర్మలసీతారామన్ మండిపాటు
- పురుషమంత్రులను కూడా ఇలా దుస్తుల గురించి అడుగుతారా అని నిలదీత
- బడ్జెట్‌పై దృష్టిపెట్టాలని, తన చీరలపై కాదని హితవుపలికిన నిర్మల

ఢిల్లీ : ప్రతీసారి బడ్జెట్ కేటాయింపుల వేళ పార్లమెంటులో తాను ధరించిన చీరలపై చర్చలు జరుగుతుండటంపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. బడ్జెట్ రోజు తానేం ధరించబోతున్నాననే ప్రశ్నలు

## జాతీయ భద్రతకు సంబంధించిన విషయం మాట్లాడుతుంటే అడ్డుకున్నారు

అవి మాట్లాడితే అంతా తెలిసిపోయేదని తనను ఎందుకు మాట్లాడనివ్వట్లేదని కేంద్రాన్ని ప్రశ్నించిన రాహుల్



ఢిల్లీ: పార్లమెంట్‌లో జాతీయ భద్రతకు సంబంధించిన విషయాన్ని మాట్లాడాలని యత్నిస్తే తనను అడ్డుకున్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడుతోందనేవి తాను చెప్పే మాటలు కాదని, స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే తన పుస్తకంలో రాశారని వెల్లడించారు. ఈ పుస్తకం బయటకు వస్తే అసలు విషయాలు ప్రజలకు తెలిసిపోతాయనే భయంతో ఆ పుస్తక ప్రచురణను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. లోక్‌సభ వాయిదా పడిన అనంతరం బయట మీడియాతో మాట్లాడిన రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. నరవణే రాసిన పుస్తకం పబ్లిష్ అయితే ప్రభుత్వ నేతలు మన సైన్యాన్ని ఎలా నిరాశపరిచారనే విషయాలు ప్రజలు తెలుసుకుంటారని రాహుల్ గాంధీ తెలిపారు. డోక్లాం అంశంలో ఆర్మీ మాజీ చీఫ్ రిటైర్డ్ జనరల్ ముకుంద్ నరవణే ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ఏం మాట్లాడారో చెప్పేందుకు యత్నించానని పేర్కొన్నారు. అవి మాట్లాడితే అంతా తెలిసిపోయేదని తనను ఎందుకు మాట్లాడనివ్వట్లేదని కేంద్రాన్ని ప్రశ్నించారు. "నన్ను మాట్లాడనివ్వడం లేదు. నేను కేవలం రెండు మూడు వాక్యాలు మాత్రమే మాట్లాడాల్సి ఉంది. అవి మాట్లాడితే అంతా తెలిసిపోతుంది. కానీ నన్ను మాట్లాడనివ్వలేదు. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన విషయం. ఇవి ఆర్మీ మాజీ చీఫ్ చెప్పిన మాటలు. రాజ్‌నాథ్ సింగ్‌తో, ప్రధాని మోదీతో ఆయన జరిపిన సంభాషణ. నేను చెప్పేదల్లా ఒక్కటే, ఆర్మీ మాజీ చీఫ్ ఏం రాశారో, రాజ్‌నాథ్ సింగ్, ప్రధాని మోదీ ఆయనకు ఎలాంటి ఆదేశాలు ఇచ్చారో మిగతా..2లో

## తెలుగు రాష్ట్రాలకు 'గేమ్ ఛేంజర్' గా హైస్పీడ్ రైళ్లు హైదరాబాద్ నుంచి 2గంటల్లోనే!

- అసోం, ఈశాన్య రాష్ట్రాల్లో రూ. 72,468 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు
- కొత్త రైల్వే ప్రాజెక్టులు, వంతెనల గురించి సర్వే జరుగుతోంది
- భూటాన్‌కు అనుసంధాన ప్రాజెక్టులు చేపడుతున్నాం



ఢిల్లీ : దేశంలో ఇకపై హైస్పీడ్ రైళ్లు గంటకు 350 కి.మీ వేగంతో పరుగులు పెడతాయని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. "హైదరాబాద్ నుంచి చెన్నై, పుణె, బెంగళూరుకు 3హైస్పీడ్ రైళ్లు వేస్తాం. దీనితో హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లో, పుణెకు 1.55 గంటల్లో, చెన్నైకు 2.55 గంటల్లో చేరుకోవచ్చు. హైస్పీడ్ కారిడార్‌తో ఏపీ-తెలంగాణ-తమిళనాడు మధ్య ఆర్థిక, వైద్య, ఆరోగ్య, పర్యాటక రంగాలు అభివృద్ధి చెందుతాయి. హైస్పీడ్ రైళ్లు తెలుగు రాష్ట్రాలకు గేమ్ ఛేంజర్‌గా మారతాయి" అని వైష్ణవ్ తెలిపారు. అలాగే అసోం, ఈశాన్య రాష్ట్రాల్లో రూ.72,468 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు చేపడతామని వైష్ణవ్ తెలిపారు. ప్రస్తుతం కొత్త రైల్వే ప్రాజెక్టులు, వంతెనల గురించి సర్వే జరుగుతోందన్నారు. భూటాన్‌కు అనుసంధాన ప్రాజెక్టులు చేపడుతున్నామని పేర్కొన్నారు.

### అండర్ గ్రౌండ్ రైల్వే ట్రాక్

బంగాల్‌లోని సిలిగురి మీదుగా ఈశాన్య ప్రాంతాన్ని భారత్‌తో కలిపే ఈ ఇరుకైన భూభాగాన్ని 'చికెన్స్ నెక్' అని పిలుస్తారు. ఇది భారత్ కు చాలా వ్యూహాత్మక ప్రాంతం. అందుకే భారత్ తో ఈశాన్య రాష్ట్రాలను అనుసంధానం చేసేందుకు 40 కి.మీ మేర భూగర్భ రైల్వే ట్రాకుల నిర్మాణానికి కేంద్రం ప్రణాళిక వేసిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. మిగతా..2లో

## వంగవీటి రంగాతో అంబటి రాంబాబును పోల్చడం దారుణం



- వైసీపీ భ్రష్టు పట్టిపోయిందన్న కొల్లు రవీంద్ర
- కులాలు, మతాల పేరుతో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపాటు
- అంబటిపై దాడిని కులానికి రుద్దే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని వ్యాఖ్య

అమరావతి : వైసీపీ పార్టీ భ్రష్టు పట్టిపోయిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆ పార్టీపై రోజురోజుకూ ప్రజా వ్యతిరేకత పెరుగుతోందని చెప్పారు. ప్రజాగ్రహం కారణంగానే అంబటి రాంబాబు నివాసంపై దాడి జరిగిందని అన్నారు. ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక కులాలు, మతాల పేరుతో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

## హింసను ప్రేరేపించేందుకు వైఎస్సార్సీపీ కుట్ర

## వారి ట్రాప్ లో పడొద్దు

- పార్టీ ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- అధికారం కోల్పోయామనే అసహనంతో వైఎస్సార్సీపీ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజం
- వైఎస్సార్సీపీ ట్రాప్ లో పడకుండా జాగ్రత్త తీసుకోవాలని సీనియర్ నేతలకు సూచన



అమరావతి : బూతు మాటలపై టీడీపీ శ్రేణుల నిరసనలు ఉద్రిక్తతకు దారితీసిన నేపథ్యంలో తెలుగుదేశం సీనియర్ నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైఎస్సార్సీపీ కుట్రలు పన్నుతోందని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. అధికారం కోల్పోయామనే అసహనంతో మిగతా..2లో

## అంబటి కుటుంబ సభ్యులు నిలదీయాల్సింది జగన్‌నే

- ★ కావులను ఓటు యంత్రాలుగానే ఆ పార్టీ వాడుకుంటోందని మండిపడ్డారు.
- ★ అంబటి కుటుంబ సభ్యులు, సానుభూతి పరులు జగన్‌ను నిలదీయాలన్నారు.



అమరావతి: తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారాన్ని డైవర్ట్ చేయడానికే అంబటి రాంబాబును వైకాపా అధినేత జగన్ పావులా వాడుకున్నారని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. ఈ విషయంలో అంబటి కుటుంబ సభ్యులు, సానుభూతి పరులు జగన్‌ను నిలదీయాలన్నారు. కావులను ఓటు యంత్రాలుగానే ఆ పార్టీ వాడుకుంటోందని మండిపడ్డారు. కాపు రిజర్వేషన్‌ను జగన్ రద్దు చేస్తున్నప్పుడు అంబటి నోరెత్తలేదని విమర్శించారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## జాతీయ భద్రతకు సంబంధించిన విషయం మాట్లాడుతుంటే అడ్డుకున్నారు

ఆ విషయాలను సభలో చెప్పాలనుకుంటున్నాను. ఎందుకు వాళ్లు ఇంతలా భయపడుతున్నారో అర్థం కావడం లేదు.“

### రాహుల్‌గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత

“ఇది నేను చెప్పింది కాదు, మాజీ ఆర్మీ చీఫ్ ఒక పుస్తకంలో రాశారు. అయితే, ఆ పుస్తకాన్ని ప్రచురించేందుకు అనుమతించడం లేదు. అది అలాగే పక్కకు పడిపోయింది. ఆర్మీ చీఫ్ దృక్కోణాన్ని వెల్లడిస్తుంది. అయినా ఆర్మీ చీఫ్ చెప్పినదానికి ఎందుకు భయపడుతున్నారు. దాని నుంచి మనం ఏదో ఒకటి నేర్చుకుంటాం. కచ్చితంగా, మనం ప్రధానమంత్రి, రాజ్‌నాథ్ సింగ్ గురించి మాత్రం ఏదో ఒకటి తెలుసుకుంటాం. అలాగే మన సైన్యాన్ని దేశ రాజకీయ నాయకత్వం ఎలా నిరాశపరిచిందో కూడా నేర్చుకుంటాం. నరవణే తన పుస్తకంలో ప్రధానమంత్రి, రాజ్‌నాథ్ సింగ్ గురించి స్పష్టంగా రాశారని నేను చెబుతున్నాను. అది ఒక వ్యాసంలో వచ్చింది. నేను ఆ వ్యాసాన్ని ఆధారంగా చూపిస్తున్నాను. వారు నన్ను మాట్లాడనివ్వడం లేదు. వారు భయపడుతున్నారు, ఎందుకంటే అది బయటకు వస్తే, నరేంద్ర మోదీ, రాజ్‌నాథ్ సింగ్ వాస్తవ విషయాలు ప్రజలకు అర్థమవుతాయి.“ అని రాహుల్ గాంధీ అన్నారు.

### ఎందుకు భయపడుతున్నారు?: ప్రియాంక గాంధీ

మరోవైపు రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ఆయన సోదరి, కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకా గాంధీ స్పందించారు. రాహుల్ మాట్లాడుతున్న మాటల్లో నిజం లేకపోతే, వాటికి సరైన ప్రామాణికత లేకపోతే కేంద్ర ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. పుస్తకంలోని ఒక్క లైన్ గురించి రాహుల్ ప్రస్తావించగానే అధికార పక్ష సభ్యులు అంత ఆగ్రహానికి గురవ్వాల్సిన అవసరం ఏముందని అన్నారు.

## వంగవీటి రంగాతో అంబటి రాంబాబును పోల్చడం దారుణం

వంగవీటి రంగాతో అంబటిని పోల్చడం దారుణమని అన్నారు. ప్రజల కోసం నిలబడిన రంగా స్థాయి ఏమిటి రోడ్డు పక్కన నిలబడి మాట్లాడే అంబటి రాంబాబు స్థాయి ఏమిటి? అని ప్రశ్నించారు. అంబటిపై దాడిని కులానికి రుద్దే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని అన్నారు. అంబటిని ప్రతి ఒక్కరూ చీదరించుకుంటున్నారని చెప్పారు. సభ్యసమాజం తల దించుకునేలా వైసీపీ నేతల ప్రవర్తన ఉందని రవీంద్ర అన్నారు. పేదల రేషన్ బియ్యం బొక్కేసిన పేర్ని నాని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీసీలు అంటూ జోగి రమేశ్ మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందని అన్నిరు. వైసీపీ ప్రభుత్వంలో బీసీలమైన తమపై దాడులు జరిగాయని, అప్పట్లో తమ అరెస్ట్ లు జరిగినప్పుడు జోగి రమేశ్ ఏమయ్యాడని ప్రశ్నించారు. తప్పు చేసిన ప్రతి ఒక్క వైసీపీ నేతపై కేసులు పెట్టి, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## అంబటి కుటుంబ సభ్యులు నిలదీయాల్సింది జగన్‌నే

మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో నిమ్మల మీడియాతో మాట్లాడారు. “ముద్రగడ పద్మనాభ రెడ్డి అని పేరు పెట్టుకున్న వ్యక్తికి ఇవాళ కాపుల గురించి లేఖ రాసే అర్హత ఎక్కడుంది..? చంద్రబాబు తల్లిదండ్రులను ఉద్దేశించి నోరు పారేసుకుంటున్న అంబటికి అతని కుటుంబసభ్యులు ఆరోజే తప్పని ఎందుకు చెప్పలేకపోయారు? కులాలను రెచ్చగొట్టి చిచ్చుపెట్టేందుకే వైకాపా కులం కార్డులు తీస్తోంది. కాపుల సంక్షేమం, భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే ముడిపడి ఉన్నాయని చరిత్ర చెప్తోంది” అని నిమ్మల అన్నారు.

## రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

4 శాతానికి పెంచాలని కోరినా పట్టించుకోలేదు. కేంద్రానికి మాత్రం 4.3 శాతం పెట్టుకున్నారు. దానినే రాష్ట్రాలకు కూడా వర్తింపజేయాలి కదా. గేమింగ్ పరిశ్రమకు హైదరాబాద్ కేంద్రంగా ఉంది. అయినా ఈ నగరంపై దృష్టి పెట్టలేదంటే తెలంగాణ ఏం తప్పు చేసింది? దేశంలో హైదరాబాద్ మెడికల్ హబ్‌గా ఉంది. ఇతర దేశాల నుంచి సైతం ఇక్కడికి రోగులు వస్తున్నారు. ప్రాంతీయ మెడికల్ హబ్‌ల ఏర్పాటులో కూడా రాష్ట్రానికి చోటు లేదు. నగరంలో 56 కిలోమీటర్ల దూరం మూసీ పునరుజ్జీవంతో ఇన్‌ల్యాండ్ వాటర్ ప్రాజెక్టు కోసం నిధులు ఇవ్వాలని ప్రధానిని సైతం అడిగాం. అయినా బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారు.

### రేర్ ఎర్త్ ఖనిజాల ఉత్పత్తిని పట్టించుకోలేదు

రామప్ప వంటి అద్భుత దేవాలయాలతో పాటు, టైగర్ రిజర్వులు, ఇరువైపులా నదులు, జలపాతాల వంటివి అనేకమున్నా రాష్ట్రానికి టూరిజం నిధుల కేటాయింపులో కూడా పట్టించుకోకపోవడం బాధాకరం. రేర్ ఎర్త్ ఖనిజాలపై దృష్టి సారించే అవకాశమున్న ప్రతిచోటుకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు వెళ్లాలని ప్రయత్నం చేస్తున్నా పట్టించుకోలేదు. సత్తుపల్లి, రామగుండం వంటి ప్రాంతాల్లో సింగరేణి తవ్విన మట్టిలో ఇవి ఉన్నాయి. మారుతున్న ప్రపంచ పరిస్థితుల్లో సెమీ కండక్టర్లపై కొన్ని దేశాలు గుత్తాధిపత్యం సాధించే పరిస్థితి వస్తోంది. ఆయా దేశాలు సరఫరా చేస్తే తప్ప ఎలక్ట్రానిక్ పరికరాలు ఉత్పత్తి చేసే పరిస్థితి ఉండదు. అటువంటి పరిస్థితి నుంచి మనదేశం బయటపడాలనే రేర్ ఎర్త్ ఖనిజాల ఉత్పత్తికి తెలంగాణకు అవకాశం ఇవ్వాలని కోర్గా. దీనివల్ల దేశానికి ఉపయోగమని కేంద్రానికి చెప్పాం. అయినా పట్టించుకోలేదు. మూడు రైలు మార్గాలు మాత్రమే ఇచ్చినా...ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడటానికి కనీసంగా రావాల్సినవి రాలేదు” అని ఉప ముఖ్యమంత్రి భట్టి తెలిపారు.

## 2015 ఆగస్ట్ 31న తెలంగాణ విద్యుత్ సంస్థకు కేటాయించినట్లు వెల్లడి

2019 మార్చిలో ఉన్నత స్థాయి కమిటీ నివేదిక ఆమోదం అనంతరం, 2020 జూన్ నుంచి బొగ్గు గనుల కేటాయింపుల ప్రక్రియ మారినట్లు తెలిపారు. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తాడిచెర్ల కోల్ బ్లాక్ గురించి కేంద్రమంత్రి స్పందించారు. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కేంద్ర బడ్జెట్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులు లేవని, ఇది తెలంగాణ ప్రజలను నిరాశపరిచిందని అన్నారు. 2020 జూన్ నుంచి బొగ్గు వేలం ప్రక్రియలో ప్రభుత్వరంగ సంస్థలకు బొగ్గు బ్లాక్‌లు కేటాయించలేదని తమిళనాడుకు చెందిన ఎంపీ డాక్టర్ తంబిదురై అన్నారు. వేలం ప్రక్రియలో రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, ప్రైవేటు రంగ కొనుగోలుదారులకు కట్టపెడుతున్నారని ఆరోపించారు. దీంతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ, తెలంగాణ విద్యుత్ సంస్థకు తాడిచెర్ల-1 బొగ్గు గనులను కేటాయించినట్లు తెలిపారు.

## ఇరాన్‌పై దాడి చేస్తే ‘ప్రాంతీయ యుద్ధం’

ఈ నేపథ్యంలో ఇరాన్ సైతం హర్మూజ్ జలసంధిలో ఆది, సోమవారాల్లో వ్యూహాత్మక సైనిక కసరత్తు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ కసరత్తు సమయంలో తమ యుద్ధ నౌకలు, యుద్ధ విమానాలకు ముప్పు కలిగించే ధోరణిని అనుసరిస్తే ఊరుకునేది లేదని అమెరికా సైనిక కేంద్ర కమాండ్ హెచ్చరించింది. మరోవైపు ఇరాన్‌లో జరిగిన దేశ వ్యాప్త నిరసన ప్రదర్శనలను ఒక కుట్రగా ఖమేనీ అభివర్ణించారు. యూరోపియన్ యూనియన్ సభ్యదేశాల సైన్యాలన్నిటినీ తాము ఉగ్రవాద సంస్థలుగా పరిగణిస్తామని ఇరాన్ పార్లమెంటు స్పీకర్ మహమ్మద్ బాఘేర్ ఖాలిబాఫ్ ప్రకటించారు. అమెరికా, ఇజ్రాయెల్, యూరప్ దేశాల నాయకులు అశాంతికి ఆజ్యం పోస్తూ తమ దేశాన్ని ముక్కలు చేయాలని చూస్తున్నారని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ వ్యాఖ్యానించారు. అయితే, అగ్రరాజ్యంతో తాము యుద్ధం కోరుకోవడం లేదన్నారు.

## వెనెజువెలా చమురు కొనుగోలుకు భారత్ సిద్ధం!



మేము చైనాను స్వాగతిస్తున్నాం, మేము ఇప్పటికే వెనెజువెలాతో ఒక ఒప్పందం కుదుర్చుకున్నాం. ఇందులో భారత్ కూడా చేరనుంది. భారత్ ఇకపై ఇరాన్ నుంచి కాకుండా వెనెజువెలా నుంచి చమురును దిగుమతి చేసుకుంటుంది. దీనికి సంబంధించిన ఒప్పందంపై ఒక అవగాహనకు వచ్చాం” అని ట్రంప్ తెలిపారు. అయితే, దీనిపై భారత్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

### క్యూబాతో చర్చలు జరుపుతాం..

క్యూబా నాయకులతో చర్చలు జరపనున్నామని, ఆ దేశంపై ఒత్తిడి పెంచుతున్నామని ట్రంప్ అన్నారు. క్యూబాకు చమురు సరఫరాను నిలిపివేయడం ద్వారా చర్చల వైపుగా దాన్ని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది మానవీయ సంక్షోభంగా మారాల్సిన అవసరం లేదని, క్యూబా కచ్చితంగా తమ వద్దకు వచ్చి ఒప్పందం కుదుర్చుకుంటుందని ట్రంప్ అన్నారు. అప్పుడు క్యూబా మళ్లీ స్వేచ్ఛ పొందుతుందన్నారు.

## హింసను ప్రేరేపించేందుకు వైఎస్సార్సీపీ కుట్ర - వారి ట్రాప్ లో పడొద్దు

మొదటి పేజి తరువాయి

ఆ పార్టీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, వారు చేసిన పాపాల నుంచి పక్కదారి పట్టించాలని చూస్తున్నారని సీఎం దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ ట్రాప్ లో మనవాళ్లు పడకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. కార్యకర్తలు సంయమనం పాటించేలా సీనియర్ మంత్రులు, నేతలు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ ట్రాప్ లో పడొద్దన్న సీఎం: రాష్ట్రానికి ఎక్కువగా పెట్టుబడులను సాధించి అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా అని సీఎం చంద్రబాబు మంత్రులకు తేల్చి చెప్పారు. దీనిని చెడగొట్టేందుకు వైఎస్సార్సీపీ శతవిధాలా యత్నిస్తోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తప్పు చేసిన ప్రతీ ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామని సీఎం హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైఎస్సార్సీపీ ట్రాప్ లో పడొద్దని హితవు పలికారు. పార్టీ సిద్ధాంతాలు ప్రజల మేలు కోసమే అనేది క్యాడర్ కు స్పష్టం చేయాలని నేతలను ఆదేశించారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులతో పుట్టిన వైఎస్సార్సీపీ ట్రాప్ లో పడితే వారికీ మనకూ తేడా ఉండదని సీఎం చంద్రబాబు వివరించారు. పార్టీ సీనియర్ నేతలు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మన పార్టీ సిద్ధాంతాలు ప్రజల మేలు



కోసమే అనేది క్యాడర్‌కు స్పష్టం చేయాలని ఆదేశించారు చేసిన పాపాలు కప్పిపుచ్చుకునేందుకే: తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైఎస్సార్సీపీ అడ్డంగా దొరికిపోయిందని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని చీదరించుకుంటున్నారని తెలియజేశారు. చేసిన పాపాలను దారి మళ్లించాలనేది వైఎస్సార్సీపీ కుట్ర అని, పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా అని గుర్తు చేశారు. కానీ అది వైఎస్సార్సీపీ నేతలకు నచ్చడం లేదని, అందుకే అడ్డుకునేందుకు నానావిధాలా కుట్రలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అదే వైఎస్సార్సీపీ లక్ష్యం : రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకే వైఎస్సార్సీపీ నేతలంతా బూతు పురాణం ఎత్తుకున్నారని కార్యకర్తల టెలీకాన్ఫరెన్స్ లో నేతలు పల్లా శ్రీనివాసరావు, అచ్చెన్నాయుడులు స్పష్టం చేశారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైఎస్సార్సీపీ అడ్డంగా బుక్ అయిందని ఆక్షేపించారు. రాష్ట్ర ప్రజలంతా వైఎస్సార్సీపీని చీదరించుకుంటున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. లడ్డూ కల్తీ వ్యవహారాన్ని డైవర్ట్ చేయడానికే వైఎస్సార్సీపీ నేతలు బూతులు మాట్లాడుతున్నారన్న నేతలు, వైఎస్సార్సీపీ ట్రాప్ లో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు పడకూడదని సూచించారు. గత 20 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని వివరించారు. అన్ని వర్గాల వారు కూటమి పాలనపై సంతోషంగా ఉన్నారని మంత్రులు తెలిపారు. పెట్టుబడుదారులు పెద్ద ఎత్తున రాష్ట్రానికి వస్తున్నారని వెల్లడించారు. వైఎస్సార్సీపీ నేతలు ఇక చేసేదేమీ లేక బూతులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కార్యకర్తలను కావాలనే రెచ్చగొట్టి లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అలజడులు చూసి ఏపీకి ఎవరూ రాకుండా చేయాలన్నది వైఎస్సార్సీపీ నేతల కుట్రని నేతలు దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ కవ్వింపు చర్యల పట్ల అంతా అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పల్లా శ్రీనివాసరావు, అచ్చెన్నాయుడులు సూచించారు.

## తెలుగు రాష్ట్రాలకు ‘గేమ్ ఛేంజర్‘ గా హైస్పీడ్ రైళ్లు- హైదరాబాద్ నుంచి 2గంటల్లోనే!

మొదటి పేజి తరువాయి

ఇందుకోసం బంగాల్‌లోని 40 కి.మీ వ్యూహాత్మక కారిడార్‌లో భూగర్భ రైల్వే ట్రాకులను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని ఆయన అన్నారు. ఈ కారిడార్ ఈశాన్య భారత దేశాన్ని దేశంలోని మిగిలిన ప్రాంతాలతో అనుసంధానిస్తుందని చెప్పారు.“ఈశాన్య రాష్ట్రాలను భారత్ ప్రధాన భూభాగంతో కలిపే 40 కి.మీ వ్యూహాత్మక కారిడార్ కోసం ప్రత్యేక ప్రణాళికలు ఉన్నాయి. అక్కడ భూగర్భ రైల్వే ట్రాక్ లను నిర్మించడంతో పాటు, ప్రస్తుతం ఉన్న ట్రాక్ లను నాలుగు లైన్ల మార్గాలుగా మార్చడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. “

**- అశ్విని వైష్ణవ్ , రైల్వేశాఖ మంత్రి**

ఈ ప్రాజెక్టు వివరాలను ఈశాన్య సరిహద్దు రైల్వే (ఎన్ ఆర్ ఎఫ్ ) జనరల్ మేనేజర్ చేతన్ కుమార్ శ్రీవాస్తవ చెప్పారు. ఈ భూగర్భమార్గం బంగాల్ లోని తీన్ మైల్ హాట్ , రంగపాణి రైల్వే స్టేషన్ల మధ్య ఉంటుందని ఆయన తెలిపారు. భద్రత దృష్ట్యా ఈ భూగర్భ మార్గం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.

### హైస్పీడ్ రైలు కారిడార్స్ ఇవే

హైదరాబాద్ సహా ఏడు నగరాల మధ్య హైస్పీడ్ రైలు కారిడార్లను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఆదివారం ప్రకటించారు. ప్రస్తుతం ముంబయి-అహ్మదాబాద్ మధ్య హైస్పీడ్ రైలు కారిడార్, అనేక రాష్ట్రాలు, జిల్లాలను కలిపే తూర్పు, పశ్చిమ రవాణా కారిడార్ల పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా బంగాల్ లోని డాంకునీ, గుజరాత్‌లోని సూరత్ మధ్య కొత్త రవాణా కారిడార్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. అలాగే కొత్త ప్రత్యేక సరుకు రవాణా కారిడార్లు, రానున్న ఐదు సంవత్సరాల్లో 20 జాతీయ జలమార్గాల కార్యాచరణను ప్రతిపాదించారు. ‘పర్యావరణపరంగా సుస్థిర ప్రయాణికుల వ్యవస్థను ప్రోత్సహించేందుకు ఏడు హైస్పీడ్ రైలుకారిడార్లను అభివృద్ధి చేయబోతున్నాం. అవి నగరాల మధ్య గ్రోత్ కనెక్టర్లుగా ఉంటాయి. వీటిద్వారా ప్రధాన ఆర్థిక, సాంస్కృతిక కేంద్రాల మధ్య అనుసంధానం పెరుగుతుంది. ఇవి ప్రయాణ సమాయాన్ని కుదిస్తాయని, రోడ్డు మార్గం, ఇప్పటికే ఉన్న రైలు నెట్‌వర్క్‌లో రద్దీని తగ్గిస్తాయి. ఇప్పుడు



టైర్-2, టైర్-3 నగరాలపై దృష్టి సారిస్తాం. టెంపుల్ టౌన్లపై కూడా. వాటికి ఆధునిక మౌలిక సదుపాయాలు, కనీస సదుపాయాల కల్పన, వాటి సామర్థ్యాన్ని పెంపునకు వచ్చే ఐదేళ్లలో రూ.5వేల కోట్లు వ్యయం చేసేందుకు ప్రతిపాదిస్తున్నాం. ఛాలెంజింగ్ పద్ధతిలో ఆ ప్రణాళికల అమలు కోసం సంస్కరణ, ఫలితాల ప్రాతిపదికన ఆర్థిక మెకనిజం ఏర్పాటు చేస్తున్నాం‘ అని నిర్మలా సీతారామన్ తెలిపారు.

## మళ్లీ ఉద్యమ రోజులు గుర్తుకొచ్చాయి

మొదటి పేజి తరువాయి

మేడారం జాతర ఏర్పాట్లలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. దావోస్ ఒప్పందాల ద్వారా వచ్చిన పెట్టుబడులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. “కేసీఆర్ నందినగర్ వస్తే అధికారికంగా 900 మంది పోలీసులను పెట్టారు. అనధికారికంగా ఆ సంఖ్య ఇంకా ఎక్కువే ఉంటుంది. హైదరాబాద్‌లో పట్టపగలే కాల్పులు, దోపిడీ ఘటనలు జరుగుతున్నాయి. యథేచ్ఛగా సహజ వనరుల దోపిడీ కొనసాగుతోంది. నల్లమలసాగర్ విషయంలో తెలంగాణ ప్రయోజనాలను తాకట్టుపెడుతున్నారు. రాష్ట్రానికి నష్టం జరుగుతోంది. సింగరేణి బొగ్గు కుంభకోణం అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి స్పష్టమైన సమాధానం లేదు. సీబీఐ, సిట్టింగ్ జడ్జి విచారణ కోరుతుంటే ఎందుకు వెనక్కిపోతున్నారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శాఖాపరమైన కమిటీ వేసి చేతులు దులిపేసుకున్నారు. ఈ వ్యవహారంలో సృజన్‌రెడ్డి కాల్ డేటా బయటకు తీస్తే అన్నీ బయటకు వస్తాయి. బీఆర్‌ఎస్ నిలదీస్తుంటే దృష్టి మరల్చేందుకు సిట్‌ల పేరిట విచారణలు చేస్తున్నారు. పైశాచిక ఆనందం కోసం కేసీఆర్‌ను



అంతసేపు కూర్చోబెట్టారు. ప్రజలకు ఒక్కొక్కటి అర్థమవుతున్నాయి.

ఒక్కొక్కటి తేలిపోతున్నాయి

ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదట్నుంచీ చెబుతున్న అబద్ధాలు ఒక్కొక్కటిగా తేలిపోతున్నాయి. మొదట వ్యాపార వేత్తలు, ఆ తర్వాత సినీ తారలు అన్నారు. ఇప్పుడు ఏమీ లేదని అంటున్నారు. ప్రభుత్వం ఇకనైనా పాలనపై దృష్టి పెట్టాలి. ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన ఖర్మ మాకేముందని కేసీఆర్ స్పష్టంగా చెప్పారు. ఇవాళ రేవంత్ రెడ్డికి సమాచారం ఎలా వస్తుందో.. నాడు కేసీఆర్ ప్రభుత్వానికి కూడా అలాగే వచ్చింది. కాంగ్రెస్ పెద్దలు ఇకనైనా అసత్య ప్రచారం మానాలి. సజ్జనార్ జడ్జి కాదు.. ఆయన తీర్పు ఇస్తే ఎలా? అక్రమం అన్నది అభియోగం మాత్రమే.. తేల్చాల్సింది కోర్టులు. బీఆర్‌ఎస్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఎక్కడికక్కడే జరుగుతుంది. పెద్ద సమావేశాలు, రోడ్ షోలు ఉండవు. మంచి ఫలితాలు సాధిస్తాం.

60 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం సాధించిందేంటి?

కేంద్ర బడ్జెట్‌లో పేదలు, రైతు కూలీలకు ఉపయోగపడే ఉపాధి హామీని కుదించారు. ఎరువుల రాయితీ, ఆహార రాయితీతో పాటు స్వచ్ఛ భారత్‌కు నిధులు కూడా తగ్గించారు. వ్యాక్సిన్లు, బల్క్ డ్రగ్స్, ఫార్మాకు హైదరాబాద్ కేంద్రం అయితే.. బయో ఫార్మా తయారీకి రూ.పది వేల కోట్లు కేటాయించి తెలంగాణకు రూ.10 కూడా కేటాయించలేదు. ఢిల్లీకి 60 సార్లు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి సాధించిందేంటి రెండు పార్టీల నుంచి 8 మంది చొప్పున ఎంపీలు గెలిచినా రాష్ట్రానికి కలిగిన ప్రయోజనం సున్నా. తెలంగాణకు భాజపా ఇచ్చేది ఇదేనాహై స్పీడ్ రైల్ కారిడార్ కేటాయించామని గొప్పగా చెబుతున్నారు. తెలంగాణ భౌగోళికంగా దేశానికి మధ్యలో ఉంది.. కారిడార్ హైదరాబాద్ మీదుగా వెళ్లక తప్పదు. ప్రత్యేకంగా ఇచ్చినట్లు చెప్పడం హాస్యాస్పదం” అని కేటీఆర్ అన్నారు.

## చీరపై కాదు బడ్జెట్‌పై దృష్టి పెట్టండి- ఇదే ప్రశ్న వారిని అడిగేవారా

మొదటి పేజి తరువాయి

తనకు ఒత్తిడిగా మారుతున్నాయన్నారు. ఎందుకిలా ప్రశ్నలతో వేధిస్తున్నారు, ఒకవేళ బడ్జెట్ ప్రవేశపెట్టేది పురుష మంత్రులైతే వారిని కూడా ఇలాగే దుస్తుల గురించి అడిగేవారా అని ప్రశ్నించారు. తాను ధరించే చీరను కూడా బడ్జెట్‌లో ఒక అంశంలా మార్చేస్తున్నారని మండిపడ్డారు. బడ్జెట్‌లో ఉన్న అంశాలు ఏమిటనే విషయాలను తెలుసుకోవడంపై ప్రజలు దృష్టి పెట్టాలని, చీరలపై కాదని ఆర్థిక మంత్రి హితవుపలికారు. ఇలాంటి అనవసర విషయాల గురించి ఆలోచించడం వల్ల ముఖ్యమైన విషయాలపై పట్టు కోల్పోతామన్నారు. కాగా ఆదివారం బడ్జెట్ ప్రవేశపెట్టిన సమయంలో నిర్మల కాంచీపురం చీరలో కన్పించారు. కొన్నినెలల్లో తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఆమె కాంచీపురం చీరను ఎంచుకోవడంపై ఈసారి చర్చ జరిగింది.

### విద్యార్థులతో కేంద్ర మంత్రి సమావేశం

మరోవైపు 7-8 శాతం ఆర్థిక వృద్ధిని కొనసాగించడం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత గల అంశమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఇది పౌరులందరికీ ప్రయోజనం చేకూరుస్తుందని, ముఖ్యంగా మరిన్ని ఉద్యోగాలను సృష్టిస్తుందని అభిప్రాయపడ్డారు. 2026-27 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత ఆదివారం దేశంలోని వివిధ ప్రాంతాల కళాశాల విద్యార్థులతో జరిగిన సమావేశంలో నిర్మలా సీతారామన్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఆర్థిక వృద్ధి బాగుంటే దాని ఫలాలు పౌరులందరికీ అందుతాయని చెప్పారు.

“ఆర్థిక వృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఆ స్థాయిని కొనసాగించాలి. మనం 7-8 శాతం వృద్ధి స్థాయిలో ఉండాలి. కాబట్టి నేను చేసే ప్రతి పని ఆ వృద్ధిని కొనసాగించడానికి ఉద్దేశించిందే అయి ఉండాలి. ఆర్థిక వృద్ధి ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఎక్కువ మందిని శ్రామిక శక్తిలోకి తీసుకువచ్చి ఉత్పాదకతను పెంచుతుంది. పాక్షిక నైపుణ్యం గల పాత్రల్లో మహిళల సంఖ్య పెరగడంలో ఇది ప్రతిబింబిస్తోంది.“

**నిర్మలా సీతారామన్ , కేంద్ర ఆర్థిక మంత్రి**

అయితే, బోర్డు రూమ్‌ల్లో మహిళల ప్రాతినిధ్యం పరిమితంగా ఉండటంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఆందోళన వ్యక్తం చేశారు. నిర్ణయాలు తీసుకోవడంలో ప్రభావితం చేయడానికి, ఇతరులకు ఆదర్శంగా నిలవడానికి ఎక్కువ మంది మహిళలు నాయకత్వ స్థానాలకు ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రగతి సాధించినప్పటికీ, ఇంకా చాలా చేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. గత బడ్జెట్ నుంచి ఆరెంజ్ ఎకానమీ (యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగం) కోసం ప్రభుత్వం నిరంతరం విధానాలు, నిధులు, మద్దతును అందించిందని మంత్రి విద్యార్థులకు తెలియజేశారు. బడ్జెట్ తయారీ అక్టోబర్ చివరిలో లేదా నవంబర్‌లో పరిశ్రమ వర్గాలు, వ్యాపారాలు, ఆర్థికవేత్తలు, కార్మిక సంఘాలతో సంప్రదింపులు చేసి ప్రజాభిప్రాయాలు స్వీకరిస్తామని విద్యార్థులకు వివరించారు. వారి సూచనలను షార్ట్‌లిస్ట్ చేసి సంబంధిత మంత్రిత్వ శాఖలు, రాష్ట్రాలతో చర్చించి వాటి అమలు కోసం ప్రయత్నిస్తామని



తెలిపారు. ఇలా అనేక సమీక్షలు, ముసాయిదా దశల తర్వాత, బడ్జెట్ ప్రసంగం ఖరారు అవుతుందని చెప్పారు. కాగా, బడ్జెట్ విధి విధానాలు, రూపకల్పన విషయాలను తెలుసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కొంతమంది విద్యార్థులకు అవకాశం కల్పించింది. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న వివిధ కళాశాలల నుంచి 30 మంది విద్యార్థులు ఎంపికైనట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వం ఎంపిక చేసిన విద్యార్థులు లోక్‌సభ గ్యాలరీ నుంచి ప్రత్యక్షంగా బడ్జెట్ ప్రసంగాన్ని వినే అవకాశాన్ని కల్పించారు. వీరు కర్తవ్య భవన్‌లోని ఆర్థిక మంత్రిత్వ శాఖను కూడా సందర్శించారు. ఈ క్రమంలోనే ఆర్థిక శాఖ పనితీరు, విధాన రూపకల్పన ప్రక్రియలు, అత్యున్నత స్థాయిల్లో ఆర్థిక నిర్ణయాలు ఎలా రూపొందిస్తారు? అమలు చేస్తారు? అనే విషయాలను ఆ విద్యార్థులు తెలుసుకోనున్నారు. పరిపాలనకు సంబంధమైన విషయాలపై విద్యార్థుల్లో అవగాహన తీసుకురావడానికి కేంద్రం ఈ వినూత్న నిర్ణయం తీసుకుంటున్నట్లు చెబుతున్నారు.

## కేసీఆర్ ను సిట్ విచారణ కోసం పిలిస్తే తప్పేంటి

నా ఫోన్, నా భర్త ఫోన్లు ట్యాప్ చేశారని అనుమానాలున్నాయి - సిట్ అధికారులు పిలిస్తే వెళ్లి విచారణకు సహకరిస్తా - సిట్ విచారణను తప్పుపడుతూ కేటీఆర్ మాట్లాడటం సరైంది కాదన్న కవిత

ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రెండేళ్లవుతున్నా సిట్ విచారణ ముగింపునకు రావడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విచారణ త్వరగా పూర్తిచేసి దోషులకు శిక్ష పడేలా చూడాలని ఆమె కోరారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కవిత పాల్గొని మాట్లాడారు. సిట్ విచారణలో ఏం జరిగిందో మాజీ సీఎం కేసీఆర్ చెబుతారని భావిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

మా ఫోన్లు ట్యాప్ చేశారనే అనుమానాలున్నాయి : సిట్ విచారణను తప్పుపడుతూ బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడటం సరికాదని, చట్టాలను అందరూ గౌరవించాలని కవిత అన్నారు. చట్టానికి సహకరించాలని పేర్కొన్నారు. గుంట నక్కలతో



కలిసి కాంగ్రెస్ పార్టీ డ్రామాలాడుతోందన్న కవిత తన భర్త ఫోన్లు ట్యాప్ చేశారనే అనుమానాలున్నాయని చెప్పారు. సిట్ అధికారులు విచారణకు పిలిస్తే వెళ్లి సహకరిస్తానని స్పష్టం చేశారు.

సిట్ విచారణలో ఏం జరిగిందో కేసీఆరే చెబుతారని భావిస్తున్నా

ఇక్కడి ప్రజలను నిర్మల విస్మరించారు : కేంద్రంలోని బీజేపీ తీరు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఐఐఎం, నవోదయాలు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఇంకా ఇవ్వట్లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మెట్రో రైల్ ఫేజ్-2 గురించి బడ్జెట్‌లో ప్రస్తావనే లేదన్న ఆమె తెలుగింటి ఆడబిడ్డ నిర్మల తెలంగాణ ప్రజలను విస్మరించారని మండిపడ్డారు. ఏపీ పునర్విభజన చట్టంలోని అంశాలు 12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని, రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదని దుయ్యబట్టారు. కొత్త ఎయిర్‌పోర్టులు, ఆర్‌ఆర్‌ఆర్‌ను పెండింగ్‌లోనే పెట్టారని ఆక్షేపించారు. రాష్ట్రప్రభుత్వం 47 అంశాల గురించి అడిగితే ఏమీ ఇవ్వలేదని, ఇద్దరు కేంద్రమంత్రులు ఉండి రాష్ట్రానికి ఏమీ తేలేకపోవడం బాధాకరమన్నారు. దేశంలో విద్య, వైద్యానికి 1, 2 శాతమే నిధులు కేటాయించటం దారుణమని కవిత ఆక్షేపించారు.

## ప్రతి సోమవారం నిర్వహించే

# ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ





**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి:** అదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించే, ప్రజావాణి లో రోడ్డు, విద్యుత్తు అంగన్వాడి భవన నిర్మాణం తదితర సమస్యలపై దరఖాస్తులు రాగా దానికి సంబంధిత అధికారులు పరిశీలించి, స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎం ఆర్ ఓ శ్యాంసుందర్, ఎంపీపీవో మహేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చాకలి లాలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### లాలయ్య కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియో చెల్లించాలి

### బుగ్గ రామలింగేశ్వర దగ్గర స్పీడ్ బ్రేకర్లు వేయాలి

### మూల మలుపు దగ్గర ఉన్న చెట్టును తొలగించాలి

### బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కోస్నం వేణుగోపాల్ రెడ్డి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని కొండాపూర్ కలాన్ గ్రామానికి చెందిన చాకలి లాలయ్య, ఆయన కుమారుడు సోమవారం ఉదయం ప్రమాదానికి గురై చనిపోయారు. ప్రమాదానికి గురైన విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కోస్నం వేణుగోపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ ధారూర్ మండలం అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి తో





కలిసి చాకలి లాలయ్య కుటుంబాన్ని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే చాకలి లాలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. లాలయ్య కుటుంబానికి 20లక్షల ఎక్స్గ్రేషియో చెల్లించాలని తెలిపారు. బుగ్గ రామలింగేశ్వరం దేవాలయం దగ్గర ఉన్న మూల మలుపు దగ్గర వెంటనే ఆర్ అండ్ బి అధికారులు చొరవ తీసుకొని స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూల మలుపు దగ్గర ఉన్న చెట్లను ఫారెస్ట్ అధికారులు వెంటనే తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మాపూర్ సర్పంచ్ బోడ అనిల్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మనోహర్, చాకలి కొండయ్య, వడ్డే యాదయ్య తదితరులు ఉన్నారు.

# గ్రామీణ ప్రతిభ వెలుగుకు సీఎం కప్ క్రీడలు దోహదం







**అక్షర విజేత:** హన్మకొండ/ నడికూడ సీఎం కప్ క్రీడా పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు దోహద పడుతాయని నడికూడ మండల సర్పంచ్ కూడ్ల మాలహాల్ రావు అన్నారు.సోమవారం నడికూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన సర్పంచ్ మాలహల్ రావు... మాట్లాడుతూ..సీఎం కప్ క్రీడా పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు దోహద పడుతాయని అన్నారు.సోమవారం నడికూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఆయన హాజరై టాస్ వేసి ప్రారంభించి మాట్లాడారు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన ఎంతో గొప్పదని,గ్రామాల్లో ఎంతోమంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని,వారి ప్రతిభను చాటేలా విద్యార్థులు సీఎం కప్ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..మండల,జిల్లా, రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించి విద్యార్థులు మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు... ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె.హనుమంత రావు,మండల పరిషత్ అధికారి మార్గవి రెడ్డి,సీఎం కప్ మండల ఇంచార్జి వెంకన్న,ఉప సర్పంచ్ టి.సంపత్,ఎస్.జి.యఫ్.ఐ సెక్రెటరీ ఆర్.సుభాష్,మండలంలోని వివిధ పాఠశాల నుండి వచ్చిన క్లస్టర్ ఇన్చార్జులు పీ.డీలు,పీ.ఈ.టీలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సిట్ విచారణకు కుట్ర మరియు కేసిఆర్ అవినీతిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నా బిఆర్ఎస్ నాయకులు

**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ జల్కె పాండురంగ్ మాట్లాడుతూ కేసిఆర్ పాలన మొత్తం అవినీతి అక్రమాలు దోపిడితో పదేళ బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ను పప్పుల కుప్పగా మర్చి ప్రజా ధనని దోచుకున్న చరిత్ర కేసిఆర్ దీ అని తీవ్ర స్థాయిలో విమర్శింశారు సాగునిటీ ప్రాజెక్టులు విద్యుత్ ఒప్పందలు, భూకబ్జాలు, మిషన్ పేరుతొ జరిగిన అక్రమాలపై వాస్తవాలు బయట పడతాయని భయంతోనే సీట్ నోటీసులను రాజకీయ కక్షగా చిత్రికరిస్తున్నారని అన్నారు చట్టం ముందు అందరు సామాను మాజీ ముఖ్య మంత్రి అనే హోదా సీట్ విచారణకు అడ్డంకి కాదని స్పష్టం చేశారు. నిజంగా కెసిఆర్ కు ప్రజల మీద నమ్మకం, ధైర్యం ఉంటే విచారణకు సహకరించాలని తెలిపారు. బెదిరింపులు



తప్పుడు ప్రచారాలతో తప్పించుకుని ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక మాట మాట్లాడలేను నేతలు అవినీతి కేసులో నిందితుడైనా తమ నాయకుడిని రక్షించేందుకు మాత్రమే ఆందోళనలు చేస్తున్నారని ఘాటుగా దుయ్య బట్టరు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలహీన పర్చే ప్రయత్నాలు ఎంత చేసిన కె సి ఆర్ అవినీతి బండారం బయటపడకుండా ఆపలేరని సిట్ విచారణ తప్పని సరిగా ముందుకుకెళ్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో జల్కె పాండు రాంగ్, ఇర్ల శివుడు,సూర్య వంశీ పాండురంగ్, గొల్లనాగు రమేష్, మ్యాకల కిషన్, జల్కె ముకుంద్ రావ్, కుంచం గంగాధర్, కే. విట్టల్, ఉద్దల్ సింగ్, ధనరాజ్ జాదవ్, సాంబారి గణేష్, గాండ్ల రమేష్, కీర్తి సంటెన్న, అరక జీవన్, కీరప్ప విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి "చదువుకో తెలంగాణ -- బాగా చదవండి" మిషన్ 10వ తరగతి పోస్టర్‌ను నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**అక్షర విజేత :** నారాయణఖేడ్ శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి "చదువుకో తెలంగాణ -- బాగా చదవండి" మిషన్ 10వ తరగతి పోస్టర్‌ను నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తనస్వగృహంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో మొత్తం 2.2 కోట్ల రూపాయల నగదు బహుమతి ప్రకటించారు. శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో చదువుకో తెలంగాణ -- బాగా చదవండి మిషన్ 10వ తరగతి' పేరుతో ప్రతిభా పురస్కారాల కార్యక్రమం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు మొత్తం 2.2 కోట్ల రూపాయల విలువైన నగదు బహుమతులు ప్రకటించారు. రాష్ట్ర స్థాయి, జిల్లా, నియోజకవర్గ, మండల్ టాపర్లకు వివిధ స్థాయిల్లో బహుమతులు అందజేయబడతాయి. ఈ పోస్టర్‌ను నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తన స్వగృహంలో ఘనంగా ఆవిష్కరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని బాగా చదివి బహుమతులు సాధించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడమైంది. ఈ కార్యక్రమంలో వారితోపాటు తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ముంతాజ్ సెట్ మాజీ ఎంపీటీసీ, శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ స్టాఫ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీని అధిక మెజార్టీతో గెలిపించి మీ పట్టణ అభివృద్ధికి సహకరించండి

### మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీని అధిక మెజార్టీతో గెలిపించి మీ పట్టణ అభివృద్ధికి సహకరించండి

### యర, అజయ్ రెడ్డి..

**అక్షరవిజేత:జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (ఫిబ్రవరి, 2) :** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 11 న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న కార్పొరేటర్లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు అజయ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పనులను గురించి వివరించడం జరిగింది. అధికారం వచ్చిన రెండు సంవత్సరాలలో ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఆరోగ్య శ్రీ, ఉచిత కరెంటు, 500కె గ్యాస్, రుణమాఫీ, 500 బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఉచిత కరెంటు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బీసీ రిజర్వేషన్స్, ాజ వర్గీకరణ, మహిళ సంఘాలకు పెట్రోల్ బంకులు మరియు ాజ బస్సులు, ఇందిరా మహిళా కాంటీన్ లు, సోలార్ విద్యుత్ యూనిట్లు, న్ణ=ూూూ, జూూ+ూజు, చెరువులు సుందరికరణ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, 30సూపర్ స్పెషలిటీ హాస్పిటల్స్,65ాూజ, 2 లక్షల కోట్లు విదేశీ పెట్టుబడులు ఉద్యోగ ఉపాధి కల్పన, ఫ్యూచర్ సిటీ, సాగు నీరు, త్రాగు నీరు, మెట్రో జూష్టుంవ 2, ఫ్లైఓవర్లు అమలులోకి తీసుకురావడం జరిగింది. తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ ద్వారా పలు పెట్టుబడిదారులను ఆకర్షింపచేసి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం జరిగింది. తద్వారా యువతకు ప్రైవేటు కంపెనీల్లో లక్షల్లో ఉపాధి అవకాశాలు వస్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుంచి 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను నింపడం జరిగింది. త్వరలోనే మరో 40 వేల ఉద్యోగాలు ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్రం లో నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరిగింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరి కొందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.... ఇది కదా ప్రజ పాలన సంక్షేమం అంటే. ఇవన్నీ పట్టణ ప్రజలు గమనించి అధికార పార్టీ తరుపున పోటీ చేస్తున్న కార్పొరేటర్లను మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు అజయ్ రెడ్డి విజ్ఞప్తి చేయడం జరిగింది.



# హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా

### మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్నికల ప్రచారం

**అక్షర విజేత, హుస్నాబాద్ ప్రతినిధి :** హుస్నాబాద్ 12 వార్డులో కేశవేని రమేష్ ,13 వార్డులో పచ్చిమట్ల శ్రీకాంత్ లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్. 11 తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు రమేష్ ,శ్రీకాంత్ ల చేతి గుర్తులకు ఓటు వేసి గెలిపించండి. డోర్ టూ డోర్ ప్రచారం లో హుస్నాబాద్ లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ వార్డుల్లో ఇంకా ఉన్న సమస్యలు పనులు నడుస్తున్నాయని చెప్తూ ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్. హుస్నాబాద్ పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నడుస్తున్నాయి. పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణాలు పూర్తవుతున్నాయి హుస్నాబాద్ లో 250 పడకల ఆసుపత్రి, ఇంజనీరింగ్ కాలేజీ, ఎల్లమ్మ చెరువు,కొత్త చెరువు అభివృద్ధి, జంక్షన్ ల సుందరీకరణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి హుస్నాబాద్ కి ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నాం.. అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఏర్పాటు చేస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి..ఇందిరమ్మ ఇళు



,, కొత్త రేషన్ కార్డులు,సన్న బియ్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఆర్టీసీ లో అక్క చెల్లె లకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం..మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నాం. సెట్విన్ ద్వారా మహిళలకు శిక్షణ ఇస్తున్నాం..దాని ద్వారా మహిళలకు స్వీయ ఉపాధి పొందవచ్చు. ప్రజా పాలన ప్రభుత్వం చేస్తున్న పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు,శాసన సభ్యుడిగా నేను చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు తోడుగా ఇక్కడ కాంగ్రెస్ కౌన్సిలర్ లు ఉంటే ఇక్కడ



మరింత అభివృద్ధి జరుగుతుంది.. ఎల్లమ్మ చెరువు దగ్గర ఫిషరీస్ మార్కెట్, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తాం. ముదిరాజ్ భవన్ నిర్మిస్తున్నాం శాదిఖాన ఏర్పాటు చేస్తున్నాం. వీరముష్టి వాళ్ళకి జాగా ఉందని చెప్పారు రెండు దశల్లో 25 లక్షల చొప్పున మంజూరు చేస్తున్నాం. మరిన్ని అభివృద్ధి పనులు విజయవంతంగా జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి.

# ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు



### విస్మరించిన కాంగ్రెస్ కు ప్రజల బుద్ధి చెప్పాలి:



**అక్షర విజేత, సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట పట్టణం 7వ వార్డ్ లో వివిధ వర్గాలకు బాకీ పడ్డ కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం. పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, పట్టణ పార్టీ అధ్యక్షుడుకొండం సంపత్ రెడ్డి. 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ఇచ్చిన ఏ ఒక్క ఆమెని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చలేదు గత 25 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో రైతు భరోసా కింద ఒక్కో రైతుకు ఇప్పటివరకు రెండు లక్షల రూపాయలు బాకీ పడింది. వరి పంటకు బోనస్ కింద ఎకరాకు 12,500 రూపాయల చొప్పున ఇప్పటివరకు 50వేల రూపాయలు బాకీ పడింది. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు..నిరుద్యోగ భృతి కింద 24 నెలలకు 96 వేల రూపాయలు ప్రభుత్వం బాకీ పడింది ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు చొప్పున 24000 కార్మికులకు బాకీ పడింది. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు నెలకి 2500 చొప్పున 24 నెలలకు 62 వేల500 బాకీ పడింది వృద్ధులకు బీడీ కార్మికులకు నెలకు 4000 రూపాయల పెన్షన్ హామీతో 24 నెలల్లో 50 వేల రూపాయలు, దివ్యాంగులకు నెలకు 6000 చొప్పున 24 నెలలకు 50 వేల రూపాయలు బాకీ పడింది కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ ద్వారా ఆడబిడ్డల పెళ్లిలకు ఒక్కో పెళ్లికి తులం బంగారం చొప్పున బాకీ పడింది. విద్యార్థులకు స్కూటీని ఇస్తానన్న ఎన్నికల హామీ ఇప్పటికి పత్తా లేకుండా పోయింది. 8000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ చేయకపోవడంతో లక్షలాది మంది విద్యార్థుల చదువు నేడు రాష్ట్రంలో ప్రశ్నార్థకంగా మారింది. అనేకమంది బడుగు బలహీన వర్గాలు నిరుపేద విద్యార్థులు రియంబర్స్మెంట్ రాక ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడింది. రైతు కూలీలకు సంవత్సరానికి 12000 చొప్పున ఒక్కో కూలికి ఇప్పటివరకు 24000 బాకీ పడిందన్నారు. ఈ కార్యక్రమం లో 7 వార్డ్ బి ఆర్ ఎస్ నేతలు పిండి అరవింద్,గూడూరి రాజు బండల, అభిబ్, కౌన్సిలర్స్ శ్రీనివాస్ యాదవ్, విటోభ, బింగి రాజేశం, సాయి, పట్టణ యూత్ అధ్యక్షులు రెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేముల నగేష్, కంటెమ్ రాజు, మంచే నర్సింహులు, పత్రి శ్రీనివాస్.రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మహనీయుల ఆదర్శాలను

# ప్రతి ఒక్కరూ ఆచరించాలి

### కెవిపిఎస్ క్యాలండర్ ను ఆవిష్కరించిన అర్బన్ తహశీల్దార్

**అక్షర విజేత ఖమ్మం:** మహనీయుల ఆదర్శాలను నేటితరం ఆచరించాలని ఖమ్మం అర్బన్ తహశీల్దార్ సైదులు కోరారు. సోమవారంన ఆయన తన కార్యాలయంలో మహనీయుల చిత్ర పటాలతో ముద్రించిన కెవిపిఎస్ 2026 సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహనీయుల చిత్ర పటాలతో క్యాలెండర్ ముద్రించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ మాట్లాడుతూ కెవిపిఎస్ సంఘం సామాజిక ఉద్యమ ప్రస్థానంలో ఒక వేగుచుక్కలాగా నిలిచిందన్నారు. దేశంలో రాష్ట్రంలో నేటికీ దళితులు సామాజిక పీడన, ఆర్థిక దోపిడిని అనుభవిస్తున్నారని, వారి విముక్తి కోసం జరిగే పోరాటాలలో కేవిపిఎస్ అగ్ర భాగాన నిలుస్తుందన్నారు. మహనీయుల స్ఫూర్తితో వారి చిత్రపటాలతో క్యాలెండర్ ను ముద్రించామని చెప్పారు. క్యాలెండర్ ముద్రణకు సహకరించిన శ్రేయోభిలాషులందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ఖమ్మం త్రీ టౌన్ నాయకులు ఎస్ కె సైదులు, పోతురాజు జార్జి, హెచ్ వెంకటేశ్వర్లు, ఎస్ రాంబాబు, మండల జగదీష్, విజయ తదితరులు పాల్గొన్నారు సామాజిక అభినందనలతో..

# ఉపాధి పనికి డిమాండ్


జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్.

వడ్డేపల్లి హనుమంతు

**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలిచిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యత దక్కడం లేదు. డిమాండ్ ఆధారిత పథకంగా చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఈ పథకంలో పని కోసం నమోదు చేయించుకుని జాబ్ కార్డులు పొందిన కుటుంబాల సంఖ్య పెరుగుతున్నా బడ్జెట్ కేటాయింపులు మాత్రం పెంచడం లేదు. కొన్ని సందర్భాల్లో తగ్గించడం ఆందోళన కలిగించే అంశం. 2023-24లో దేశ వ్యాప్తంగా 14.81 కోట్ల కుటుంబాలు జాబ్ కార్డులు పొందగా, 2024-25లో ఆ సంఖ్య 16.06 కోట్లకు పెరిగింది. 2025-26లో 16.66 కోట్లకు పెరిగింది. బడ్జెట్‌లో నిధులు కేటాయింపులను పరిశీలిస్తే 2023-24లో రూ.60 వేలకోట్లు కేటాయించి రూ.88,760.50 కోట్లను ఖర్చు చేశారు. 2024-25లోనూ రూ.86 వేల కోట్లు కేటాయించి, రూ.85,834.40 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. 2025-26లోనూ రూ.86 వేలకోట్లు కేటాయించగా, సవరించి ఈ మొత్తాన్ని రూ.88 వేలకోట్లకు పెంచారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఈ చట్టాన్ని రద్దు చేసి విబి జి ఆర్ఎఎం జి పేరుతో కొత్త పథకాన్ని తీసుకొచ్చింది. ఉపాధి హామీ చట్టానికి సంబంధించి 2025 డిసెంబరు నాటికి రూ.9,439 కోట్ల వరకూ వేతన, మెటీరియల్ బకాయిలు ఉన్నాయి. ఈ మార్చి చివరికి చట్టాన్ని రద్దు చేయాలని నిర్ణయించి, బకాయిలు, ఇతర ఖర్చులు, చెల్లింపుల కోసం 2026-27 బడ్జెట్‌లో మరో రూ.30 వేలకోట్లను కేటాయించారు. విబి జి ఆర్ఎఎం జి పథకం 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభించాలని కేంద్రం నిర్ణయించడంతో ఈ పథకం అమలు కోసం రూ.95,692.31 కోట్లు కేటాయించారు. ఈ ఏడాది పని దినాలను 125 రోజులకు పెంచినా.. కేటాయింపులు మాత్రం నామమాత్రంగానే చేసింది. దీనికి తోడు కొత్త పథకంలో కేంద్ర ప్రభుత్వం తన వాటాను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించి రాష్ట్రాల వాటాను 10 శాతం నుంచి 40 శాతానికి పెంచింది. అదేవిధంగా దేశ వ్యాప్తంగా ఈ పథకం అమలుకు అవకాశం లేకుండా నోటిఫై చేసిన ప్రాంతాల్లోనే పని కల్పిస్తామని ఆంక్షలు విధించడం, వ్యవసాయ పనుల పేరుతో 60 రోజులపాటు ఉపాధి పనుల నిలిపివేత వంటి షరతుల వల్ల పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# సీపీఆర్ తో ప్రాణాలు కాపాడిన సిబ్బందిని అభినందించిన సీపీ







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సమ్మక్క సారక్క జాతర లో సి.పి.ఆర్ చేసి ఒక వ్యక్తి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ దస్తయ్య, ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్ పెక్టర్ వినోద్ లను సోమవారం పోలీసు కమిషనర్ కార్యాలయంలో సీపీ పూల బొకే, శాలువాతో ఘనంగా సత్కారించారు. మేడారం సమ్మక్క సారక్క జాతర సందర్భంగా సిద్దిపేట జిల్లా గుండ్ల చెరువు గ్రామానికి చెందిన శైలంద్ర సురేష్ అనే ప్రయాణికుడు తాడ్వాయి మండలం కాటాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తి అకస్మాత్తుగా అపస్మారక స్థితికి వెళ్లిపోయాడు. ఈ సంఘటనను గమనించిన అక్కడే విధులు నిర్వహిస్తున్న నిజామాబాద్ జిల్లా కు చెందిన ట్రాఫిక్ ఎ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ దస్తయ్య వెంటనే అప్రమత్తమై సీపీఆర్ నిర్వహించారు. అనంతరం కమ్యూనికేషన్ సెట్ హాస్పిటల్ కు తరలించడం కోసం సమాచారం ఇవ్వగా ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ వినోద్ రెండు కిలోమీటర్ల దూరంలో గల అంబులెన్సు ను ట్రాఫిక్ రూట్ త్వరితగతిన మొత్తం క్లియర్ చేస్తూ అంబులెన్సు లో హుటాహుటిన ములుగు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. వీరు సమయస్ఫూర్తి, మానవీయతతో చేసిన ప్రయత్నాల ఫలితంగా బాధితుడు ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడబడ్డాడు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సహయ చర్యలు పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచుతున్నాయని ప్రతి ఒక్కరూ హెడ్ కానిస్టేబుల్ దస్తయ్య, రిజర్వు ఇన్స్ పెక్టర్ వినోద్ లను సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ,పి. ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# అధ్వానంగా ప్రమాదకరంగా మారిన కంపగూడెం బీటి రోడ్డు







కోన్నేళ్లు గా కనీస నిర్వహణ లేక, బీటి రోడ్డు మరమ్మతులకు నోచుకోలేదు.

గత ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులు హామీలు నీరుగార్చేయి

ఆర్ అండ్ బీ అధికారులు పర్యవేక్షణ లోపం

**అక్షరవిజేత, ములకలపల్లి :** అధ్వానంగా అస్తవ్యస్తంగా మరమ్మతులకు నోచుకోక ప్రమాదకరం మారిన బీటీ రోడ్డు.. వివరాల్లోకి వెళ్ళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని కంపగూడెం గ్రామంలో గత 2017 సంవత్సరాములో ఐటిడిఎ టిఎస్పి గ్రాంటు తో 33 లక్షల వ్యయం తో అప్పటి ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి బిటి రోడ్డు నిర్మాణం చేశారు. అప్పటి నుంచి ఆర్ అండ్ బి అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడలేని పరిస్థితి నెలకొంది. అధికారుల పర్యవేక్షణ లోపం ఏర్పడింది. ఆదివాసీ గ్రామాల పై ఎందుకు అంత చిన్న చూపని కొంత మంది ఆదివాసిలు ప్రశ్నిస్తుతుండ్రు గ్రామంలో రహదారిపై ప్రయాణం ప్రాణం మీదికి వస్తుంది. రోడ్డు సైడ్ పూర్తిగా కొట్టుకుపోయి రోడ్డు అధ్వానంగా భయంకరంగా తయారైంది. వర్షం పడితే ఇక గ్రామస్తుల పరిస్థితి అగమ్యమే.ఈ రోడ్డు మీద వేళ్లే ఆటోలు,ఇతర వాహనాలు ఎదురవుతే పక్కకు తప్పుకునే పరిస్థితి లేదు. ఈ విధంగా ప్రమాదకరంగా రోడ్డు తయారవడం వల్ల గ్రామస్తులు అనేక ప్రమాదాలు చావి చూస్తున్నారు. స్కూల్ విద్యార్థులు రోడ్డు పై వెళ్ళే సమయంలో ప్రమాదలు జరిగి ఆసుపత్రిలో చేరిన సందర్భలు అనేకంగా ఉన్నాయి.స్కూల్ పిల్లలు బడికి రావాలంటే బయపడుతున్నారు. రహదారిపై రాళ్ళు తేలి అత్యంత ప్రమాదకరంగా మారిన కంపగూడెం బీటి రోడ్డు ద్విచక్ర వాహనాల పై వెళ్ళేటప్పుడు ఏ కాస్త ఆదమరిచినా ద్విచక్ర వాహనం కింద పడి కాళ్ళు చేతులు విరుగుతున్నాయి.ఇక గర్భిణీ స్త్రీలు ఆసుపత్రి కి వెళ్ళాలి అంటే నరకయాతన పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇటు వైపు అటు వైపు ఇండ్లు ఉండడం తో ప్రజలు వాహనాల తాకిడికి భయం గుప్పిట్లో పెట్టుకొని బ్రతుకుతున్నారు. ఇరువైపులా బిటి రోడ్డు కు సైడ్ కొట్టుకుపోవడం తో రహదారి లేక గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలు ఆర్ అండ్ బి అధికారులు మండలంలో ఉన్నారా.. అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోడ్డు పోసారు మరమ్మతులు మారిచారని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు కళ్ళు తెరిచి నిర్లక్ష్యం విడిచి కంపగూడెం బీటి రోడ్డు మరమ్మతులు చేయించండి సార్..అని గ్రామస్తులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కంపగూడెం బీటి రోడ్డు కు నిధులు కేటాయించి రోడ్డు మర్మమతులు వెంటనే చెపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**ఆర్ అండ్ బి ఏఇ విశ్వనాథ్:**

కంపగూడెం బీటి రోడ్డు బర్మం మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేస్తాం ఏప్రిల్ మొదటివారంలో నిధులు కేటాయించి సైడ్ బర్మం మట్టి తో మరమ్మతులకు పూర్తి చేస్తాం గ్రామస్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొకొకుంటా పూర్తి స్థాయిలో పనులు తర్వాగ పూర్తి చేయిస్తాము.

# అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం


జనవరి నెలలో 22 కేసులు నమోదు

జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జిల్లా వ్యాప్తంగా అక్రమ రవాణా,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా జారీ చేసిన ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా కేవలం జనవరి నెలలోనే జిల్లా వ్యాప్తంగా మొత్తం 22 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఇందులో ప్రధానంగా సహజ వనరుల దోపిడీని అరికట్టే క్రమంలో, అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లపై 14 కేసులు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎర్రమట్టిని తరలిస్తున్న ట్రాక్టరుపై ఒక కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. పర్యావరణానికి, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న నిషేధిత చైనా మాంజా విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచి 4 కేసులు నమోదు చేశామని ఆమె వివరించారు.అక్రమ రవాణానే కాకుండా సామాజిక రుగ్మతలపై కూడా టాస్క్ ఫోర్స్ బృందాలు గట్టి నిఘా ఉంచాయి. ఇందులో భాగంగా పేకాట స్థావరాలపై దాడులు చేసి ఒక కేసు, మాదకద్రవ్యాల నిరోధక చట్టం కింద ఒక కేసు, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ ఆహార పదార్థాల విక్రయదారులపై ఒక కేసు నమోదు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఇదే విధంగా నిరంతరం తనిఖీలు కొనసాగుతాయని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు, పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా చట్టవ్యతిరేక పనులు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఎస్పీ తి స్నేహ మెహ్రా తెలిపారు.

# వైభవంగా మహమ్మాయి దేవి కళ్యాణ రథోత్సవం


మహమ్మాయి దేవికి ప్రత్యేక పూజలు

నిర్వహించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం, జిహెచ్ఎంసి పరిధిలోని మంగళపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ మహమ్మాయి దేవీ బ్రహ్మోత్సవాలలో భాగంగా అంకురార్పణ, ధ్వజారోహణం కళ్యాణోత్సవం రథోత్సవ కార్యక్రమాలు ఆలయ చైర్మన్ వట్నాల రాములు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పలువురు. ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....మహమ్మాయి దేవి అమ్మవారి జాతర అంటేనే హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ప్రజలకు పెద్ద పండుగ వల్లే జరుపుకుంటరాని, వేలాదిమంది భక్తులు తరలివచ్చి, అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటారని, మంగళపల్లి మహమ్మాయి దేవి అమ్మవారు. ఎంతో మహిమాన్వితురాలని, కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారమని అన్నారు. జాతర ఏర్పాట్లు చూపరులను ఇట్టే ఆకర్షిస్తున్నాయని విద్యుత్ దీపాల అలంకరణ, భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినటువంటి ఆలయ కమిటీ సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు అంకర్ల కృష్ణ ముదిరాజ్, కీలుకత్తి శ్రీనివాస్ గౌడ్, గంగనమోని అశ్విని గణేష్, చిలక నరేష్, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా భీమన్నదేవుని జాతర..





**అక్షరవిజేత మామడ:** మండలంలోని రాయదారి గ్రామం లో సోమవారం రోజు భీమన్న జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారు. భీమన్నదేవుని గజాలను (ఆయుధాలు/చిహ్నాలు) పవిత్ర గోదావరి జలాలతో శుద్ధి చేసిన అనంతరం బాజాభజంత్రీల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో ప్రతిష్టించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి, తమ కోరికలు నెరవేర్చాలని కోరుతూ భీమన్న దేవుడికి మొక్కులు చెల్లించారు. ఈ జాతరలో ఆదివాసీల సాంప్రదాయ నృత్యాలు, డప్పుల మోతలతో పండుగ వాతావరణం నెలకొంది. మండలం లోని అధికారులు, నాయకులు, ప్రజలు భీమన్నదేవుని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు.

# మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం కింద తీసిన మట్టిని పంట పొలాల బాటలకు ఉపయోగించుకోవచ్చు

ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ



**అక్షర విజేత. చింతలపాలెం :** చింతలపాలెం మండలం పాత వెల్లటూరు వద్ద నిర్మిస్తున్న మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ పనుల మట్టిని రైతుల పంట పొలాల బాటలకు వినియోగించాలని స్థానిక రైతులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్ర రెడ్డి తో సంప్రదించగా ఇట్టి విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్తానని రైతులతో చెప్పడం జరిగింది ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన మంత్రి సంబంధిత ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో చింతలపాలెం, యర్రకుంటతండ, కొత్తగూడెం గ్రామాలకు చెందిన రైతులు ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ కు మెమోరాండం అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి స్థానిక రైతులు పాల్గొన్నారు

# పత్తిపాకలో బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ..!



**అక్షర విజేత:** హన్మకొండ/పత్తిపాక శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామంలో ముహమ్మద్ సర్దార్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ రాజు వార్డు మెంబర్లు కలిసి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారు మహమ్మద్ సర్దార్ కుటుంబానికి 50 కిలోల బియ్యము అందజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తోపాటు వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

# ఇది వికసిత్ భారత్ బడ్జెట్ బిజెపి సోషల్ మీడియా చింతకింది సురేష్..



**అక్షర విజేత:జయశంకర్ భూపాల పల్లి జిల్లా ప్రతినిధి( ఫిబ్రవరి 2 ) :** కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ అభివృద్ధికి సహకరిస్తుందని ఇది వికసిత భారత్ కు అనువైన బడ్జెట్ అని సురేష్ అన్నారు. ఈ బడ్జెట్ 140 కోట్ల మంది భారత ప్రజల శ్రేయస్సు కోసం అనేక కేటాయింపులు చేశారని 2047 విజన్ భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ఈ బడ్జెట్ సహకరిస్తుందని సురేష్ తెలిపారు. యువతకు ఈ బడ్జెట్లో అవకాశాలతో పాటు రైల్వే బడ్జెట్ పెంపుతో పాటు ఈసారి తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపులు ఉన్నాయన్నారు తెలంగాణ రాష్ట్రానికి మూడు హై స్పీడ్ రైలు రానున్నాయని, 33 జిల్లాలలో కొత్తగా బాలికలకు హాస్టల్ నిర్మాణానికి బడ్జెట్లో నిధులు కేటాయించడం సంతోషకరమైన విషయమని సురేష్ తెలిపారు. విదేశీ విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రాయితీ శాతాన్ని ఐదు శాతం నుంచి 2 శాతానికి తగ్గించడం వల్ల విదేశీ విద్యను ప్రోత్సహించడం వల్ల తెలంగాణ విద్యార్థులకు కూడా లాభం జరుగుతుందని అన్నారు. యువతకు మహిళలకు రైతులకు అందరికీ ఉపయోగపడేలా బడ్జెట్ను రూపొందించిన కేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# సి. ఏ. విద్యార్థినికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూత



**అక్షర విజేత ఖమ్మం :** ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నతవిద్యకు ఆర్థిక సమస్య అడ్డుకారాదనే ఆశయంతో పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చార్టెడ్ అకౌంటెంట్ (సి. ఎ) చదువుతున్న విద్యార్థినికి అండగానిలిచింది. ఖమ్మం ముస్తఫానగర్ కు చెందిన తీర్థాల స్పందన ప్రతిభతో పదవతరగతి, ఇంటర్ పూర్తి చేసి సి ఏ చేయాలనే తన లక్ష్యం తో చేరినప్పటికి కుటుంబం ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నది. తమ కుమార్తె ఉన్నతవిద్యకు చేయూత అందించాలని కుటుంబ సభ్యులు ట్రస్ట్ సభ్యులను సంప్రదించగా చేయూత చేస్తామని హామీ ఇచ్చారు. తీర్థాల స్పందన కుటుంబ సభ్యులకు ఇచ్చిన హామీమేరకు, ట్రస్ట్ సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి, మురళీకృష్ణ దంపతుల ఆర్థిక సౌజన్యంతో ఇరవైవేల రూపాయలు చెక్కును ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య విద్యార్థినికి అందించారు. కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు మహంకాళిస్వరాజ్యలక్ష్మి, పరిశలక్ష్మరాజ్యం, గొండేలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాంపల్లి ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించిన గోగుల సరిత



**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం పరిధిలోని ప్రియమైన రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ 6240 కుటుంబ సభ్యులకు, ఆర్ ఆర్ ఆర్ టి ఆర్ వి మేము సామాజిక సేవా సంస్థ, రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ తరపున మీకు తెలియజేయడం సంతోషంగా ఉంది. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ( టి ఎస్ సి పి సి ఆర్ ) సభ్యురాలు గోగుల సారిత రాంపల్లి ఎంపీపీస్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా ఆర్ ఆర్ ఆర్ టి ఆర్ వి సామాజిక సేవా సంస్థ బృంద సభ్యులు మరియు ఇతర ప్రతినిధులు రాంపల్లి పాఠశాలకు సంబంధించిన సమస్యలు మరియు ఇబ్బందులను కమిషన్ సభ్యురాలికి వివరించారు. ఈ సందర్శన ఎంతో ఉపయోగకరంగా ఉండి, పాఠశాల సంబంధిత సమస్యలు కమిషన్ దృష్టికి తీసుకెళ్లబడినాయి.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్పు పోటీలు

ఎంపీడీవో రవికుమార్

ఖమ్మం రూరల్.






**అక్షర విజేత ఖమ్మం :** గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రూరల్ మండలం ఎంపీడీవో రవికుమార్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఐదు కస్టర్ల సీఎం కప్పు పోటీలను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. కామంచికల్లు యంవిపాలెం చింతపల్లి తల్లంపాడు మంగళ గూడెం క్లస్టర్ల స్థాయి క్రీడాకారులు మండల స్థాయి పోటీలో పాల్గొంటారని ఆయన తెలిపారు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి పోటీల్లో పాల్గొనాలని ఆయన సూచించారు ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా మండల విద్యాశాఖ అధికారి యం శ్రీనివాస్ సర్పంచ్ మేకల సత్యనారాయణ ఉపసర్పంచ్ అనిల్ గొల్లపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు బొడ్డు కోటయ్య వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీసీల రాజ్యాధికారమే సామాజిక న్యాయానికి మార్గం

బోనగిరి రాజేష్ పటేల్



**అక్షర విజేత:** జయశంకర్ భూపల పల్లి జిల్లా ప్రతినిధి (ఫిబ్రవరి, 2) : తెలంగాణలో జనాభా పరంగా అధిక సంఖ్యలో ఉన్న బీసీ వర్గాలను ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ కూడా నిజాయితీగా పట్టించుకోలేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్ పటేల్ అన్నారు. అగ్రవర్ణాల ఆధిపత్యంలో కొనసాగుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ వంటి రాజకీయ పార్టీల పాలనలో బీసీలు వ్యవస్థాత్మకంగా రాజ్యాధికారానికి దూరం చేయబడుతున్నారని ఆయన విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు రాజకీయంగా ఎదగకుండా చేయడానికి సంవత్సరాలుగా పథకబద్ధమైన కుట్రలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం సాధించాలంటే బీసీలకు రాజ్యాధికారమే ఏకైక మార్గమన్న సత్యాన్ని ప్రజల ముందుకు ధైర్యంగా తీసుకువస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడిగా నాయకత్వం వహిస్తూ, బీసీల హక్కుల సాధన కోసం జరుగుతున్న నిరంతర పోరాటంలో ప్రజలంతా ఐక్యంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. “అధికారం -- ఆత్మగౌరవం -- వాటా ఇవి నినాదాలు కాదు... బీసీల సహజ హక్కులు” అని బోనగిరి రాజేష్ పటేల్ అన్నారు.

# గుడిపహాడ్ గ్రామం లో ఘనంగా కూతురి 4వ వర్ధంతి వేడుకలు

పేద పిల్లలకు సహాయం చేయడంలోనే తన కూతురి ఆనందాన్ని వెతుక్కుంటున్న తల్లిదండ్రులు



**అక్షరవిజేత:జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (ఫిబ్రవరి, 2) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని గుడిపహాడ్ గ్రామానికి చెందిన గంగాధరి లావణ్య-రాజు దంపతుల కుమార్తె గంగాధరి వీక్షిత గత 4 సంవత్సరాల క్రితం మృతి చెందింది. కాగా వీక్షిత తల్లిదండ్రులు పేద విద్యార్థుల రూపంలో తన కూతురిని చూసుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రతి ఏటా తన కుమార్తె వర్ధంతి సందర్భంగా మండలంలోని గుడి పహాడ్, బంగ్లాపల్లి గ్రామాలలో గల అంగన్ వాడీ మరియు బంగ్లాపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గల విద్యార్థులకు ప్లేట్స్, పండ్లు, పలకలు, బుక్స్, గేమ్స్ మెటీరియల్స్, భోజనాలను సమకూర్చుతున్నారు. ఈ సందర్భంగా వీక్షిత తల్లిదండ్రులు మాట్లాడారు. తన కుమార్తె చనిపోయినప్పటి నుండి పేద విద్యార్థులకు సహాయం చేయడంలోనే దైవత్వం దాగి ఉందని, తన కుమార్తె చనిపోయి ఈ విధంగా పేద విద్యార్థులకు న్యాయం చేసే విధంగా మాకు గొప్ప అవకాశాన్ని కల్పించిందని, మా కుమార్తె మరణం పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాలని వారు సంకల్పించారు. ఈ కార్యక్రమంలో గుడి పహాడ్ గ్రామ సర్పంచ్ కుమ్మరి సాంబయ్య, ఉప సర్పంచ్ బుర్ర సమ్మయ్య, మాజీ సర్పంచ్ పాశం స్వరూప-పర్వతాలు, వార్డు మెంబర్ పాశం సమ్మయ్య, వేములపల్లి హెడ్మాస్టర్ ఓరుగంటి రవీందర్, బంగ్లాపల్లి హెడ్మాస్టర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు బీఫామ్ లు ఇవ్వక పోతే మూడు పార్టీలకు మూడీనట్టే



బీసీలకు ఏ పార్టీ ఎన్ని టిక్కెట్లు ఇస్తుందో స్పష్టంగా ప్రకటించాలి

జనాభా దామాషా ప్రకారం రాజకీయ వాటా కల్పించని పార్టీలు బీసీ ద్రోహుల పార్టీలే..

బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్

**అక్షర విజేత:జయశంకర్ భూపలపల్లి జిల్లా ప్రతినిధి(ఫిబ్రవరి, 2) :** ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కార్పొరేటర్లుగా బీసీలకు మూడు పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు బీఫామ్ లు ఇవ్వాలని, లేనియెడల ఆ పార్టీలకు మూడినట్లేనని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ తీవ్రంగా హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకుండా మున్సిపల్ ఎన్నికలకు వెళ్తుంటే..ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ప్రతిపక్ష పార్టీలు కూడా ఎన్నికలకు సై అంటున్నాయన్నారు. జనరల్ స్థానాలలో ఇప్పటికే నామినేషన్ వేసిన బీసీలకు బీఫామ్ లు ఇవ్వాలని మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీలను రాజకీయంగా అణచివేయడానికి అగ్రకుల రాజకీయ పార్టీలు సర్వేల పేరుతో...బీఫామ్ లు ఇవ్వకుండా కుట్ర చేస్తున్నాయని, సర్వేల పేరుతో బీసీలకు టికెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో మూడు పార్టీల కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ వాటా కల్పిస్తామని ప్రధాన రాజకీయ పార్టీలు స్పష్టమైన తమ విధాన నిర్ణయాన్ని ప్రకటించాలని, లేనిపక్షంలో బీసీ ద్రోహుల పార్టీలుగా చరిత్రలో మిగిలిపోతారన్నారు.

# కన్నకూతురిని కడతేర్చిన కసాయి తండ్రి

హత్య కేసు చేదించిన పోలీసులు

ఇద్దరు నిందితుల అరెస్ట్

వివరాలు వెల్లడించిన సీపీ సాయిచైతన్య





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేయడం కోసం ముగ్గురు పిల్లల నిబంధన ఉండడంతో కన్న కూతురిని కాలువలో తోసేసి చంపాడు కసాయి తండ్రి. ఈ ఘటనలో చిన్నారి తండ్రితో పాటు మరో నిందితున్ని అరెస్ట్ చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత నెల జనవరి 29న ఎడపల్లి మండలం ఏఆర్‌పీ క్యాంపు శివారులోని డీ-46/8 నిజాంసాగర్ కెనాల్ లో సుమారు ఆరు సంవత్సరాల చిన్నారి మృతదేహం లభ్యమైంది. గ్రామస్తుల సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. చిన్నారి ఆచూకీ కోసం సోషల్ మీడియా,ప్రింట్ మీడియా,వాట్సాప్ గ్రూపుల ద్వారా ఫోటోలు ప్రచారం చేయగా,మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ముఖేడ్ తాలూకా కెరూర్ గ్రామానికి చెందిన ప్రాచి కొండమంగలే గా గుర్తించారు. అనంతరం పోలీసు బృందం ముఖేడ్ వెళ్లి మృతురాలు అదే గ్రామానికి చెందినదని నిర్ధారించింది. కెరూర్ గ్రామానికి చెందిన పాండురంగ కొండమంగలే మంగలి వృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేయాలనే ఉద్దేశంతో ప్రస్తుత సర్పంచ్ గణేష్ షిండేతో కలిసి కుట్ర పన్నినట్లు పోలీసులు గుర్తించారు. ముగ్గురు పిల్లలు ఉంటే ఎన్నికల్లో అనర్హత వస్తుందనే ఉద్దేశంతో పిల్లలలో ఒకరిని హత్య చేసి తప్పిపోయిందని చెప్పాలని పథకం వేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ క్రమంలో పాండురంగ తన పెద్ద కూతురు ప్రాచీని బైక్‌పై మాయ మాటలు చెప్పి తీసుకెళ్లి ఎడపల్లి సమీపంలోని నిజాంసాగర్ కెనాల్‌లో బ్రతికుండగానే తోసివేసి హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. పాండురంగ కొండమంగలే, గణేష్ షిండే (కెరూర్ గ్రామ సర్పంచ్) అనే నిందితులను అరెస్ట్ చేసి అపహరణకు ఉపయోగించిన ఎమ్ హెచ్-26బీవై7495 నంబర్ బైక్ ని, మూడు మొబైల్ ఫోన్ల ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించినందుకు బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు,ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ,రెంజల్ ఎస్సై కె.చంద్రమోహన్,ఏఎస్సై బాబురావు, పీసీలు సుధీర్,శ్రీకాంత్‌లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం సిగ్గుచేటు: సిపిఐ

కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై గరిడేపల్లిలో నిరసన

పాత పేరునే కొనసాగించాలని డిమాండ్

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు

**అక్షర విజేత గరిడేపల్లి సూర్యపేట డిస్టిక్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించి, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొత్త పేరు పెట్టడాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. సోమవారం గరిడేపల్లి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

**మహాత్ముని పేరు తొలగించడం దారుణం**

అహింసా మార్గంలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును పథకానికి తొలగించి, ‘జీ రామ్ జీ’ ( జి రామ్- జె) గా మార్చడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వాలు జాతీయ నాయకులను గౌరవిస్తూ పథకాలకు వారి పేర్లు పెడితే, మోడీ ప్రభుత్వం ఆ పేర్లను తొలగించి తమకు నచ్చిన పేర్లు పెట్టుకుంటూ ఆనందపడుతోందని ధ్వజమెత్తారు. “పథకాలకు పేర్లు మార్చినంత మాత్రాన నాయకుల స్థాయి తగ్గదు, వారు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు” అని ఆయన స్పష్టం చేశారు.

**పథకాన్ని ఎత్తివేసే కుట్ర!**

వామపక్ష పార్టీల ఎంపీలు పార్లమెంటులో పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే కేంద్రం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని వెంకటేశ్వర్లు ఆరోపించారు. పథకాన్ని ఎత్తివేయాలనే దురుద్దేశంతోనే పేరు మార్పు డ్రామాలు ఆడుతున్నారని, ప్రజలు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వెంటనే పాత పేరునే పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.

**పాల్గొన్న నాయకులు:**



ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, మండల కార్యవర్గ సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, ఎడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, పంగ గోవిందు, చెవ్వ ఎంకన్న, షేక్ నబి సాహెబ్, ప్రధాని సైదులు తదితరులు పాల్గొన్నారు

# చదువుకో తెలంగాణ పోస్టర్ ఆవిష్కరించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





**అక్షర విజేత, చొప్పదండి:** ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేపట్టిన ‘మిషన్ 10వ తరగతి’ అను పోస్టర్‌ను కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన “మిషన్ 10వ తరగతి” కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని,ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నారు. మొట్ట మొదటి స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ.5 లక్షలు,రెండవ స్థానానికి రూ.3 లక్షలు,ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు,119 అసెంబ్లీ ప్రతి నియోజకవర్గ టాపర్ కు రూ.1 లక్ష చొప్పున,అలాగే 612 మండలాలలో టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు.ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ గంగాధర బ్రాంచ్ మేనేజర్ వేములవాడ అజయ్, ,సిబ్బంది పోరండ్ల భూపతి, డివో మంత్రి మహేందర్,గోపాలరావు పేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యనారాయణ,కాంగ్రెస్ నాయకులు దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,సువీన్ యాదవ్, ఆంజనేయులు,మారుతి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్.





**అక్షర విజేత ఖమ్మం:** మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికలో ఎక్స్ ఆఫీషియో సభ్యులు ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

**ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ**

ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమలులో ఉండాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే సమాచారం అందించాలని, పోలింగ్, లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :** రంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి 25వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో ఇంటర్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 25వ తేదీ నుండి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనులను సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, పరీక్ష విధులు నిర్వహించే ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా నిర్వహించాలన్నారు. జిల్లాలో 200 పరీక్షా కేంద్రాల ద్వారా 84,301 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 70,171 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 31 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు. పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేసి సిబ్బంది కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన్ ఫర్నీచర్ ఉండేలా చూడాలని, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన మంచినీరు, ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు మౌలిక సదుపాయాలు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్ ను నియమించి పరీక్ష కేంద్రంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, పోలీస్ అధికారులు, పోస్టల్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, మెడికల్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఆధ్వర్యంలో చదవండి విజేతలుగా నిలవండి పైనవిద్యార్థులకు అవగాహన!

### బ్రాంచ్ మేనేజర్ రవి!!






**అక్షర విజేత,శివంపేట :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థినీ, విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ తమవంతు చేయూత అందించనున్నట్లు సుచిత్ర (తూప్రాన్) బ్రాంచ్ మేనేజర్ రవి తెలిపారు. విద్యాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఆదేశాల మేరకు శివ్వంపేట మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు చిన్న గొట్టుముక్కల గోమారం దొంతి పెద్ద గొట్టిముకుల కొంతంపల్లి పాంబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగి రాజీపేట శ్రీకాంత్ బిసుకుంద నర్సింలు ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు తమ సంస్థ ద్వారా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.5 లక్షలు, రెండో స్థానాన్ని సాధించిన విద్యార్థికి రూ.3 లక్షలు నగదు బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. అలాగే ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు, రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల టాపర్లకు ఒక్కొక్కరికి రూ.లక్ష, ప్రతి మండలంలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10,000 నగదు బహుమతి అందజేయనున్నట్లు వివరించారు. "చదవండి -- విజేతలుగా నిలవండి" అనే నినాదంతో తెలంగాణ అంతటా విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షలను లక్ష్యంగా పెట్టుకొని కష్టపడి చదివి తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. అనంతరం ఎంఈఓ బుచ్చా నాయక్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు లక్ష్యసాధనకు ప్రేరణనిస్తాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఏ మాత్రం తక్కువ కాదని, కష్టపడి చదివితే రాష్ట్ర, జిల్లా స్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ చూపగలరని చెప్పారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు ముందుకు వచ్చి విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి చదువును మధ్యలో ఆపకుండా ఉన్నత విద్యను కొనసాగించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చా నాయక్ శివ్వంపేట ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం దొంతి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఉద్యోగి రాజీపేట శ్రీకాంత్ బిసుకుంద నర్సింలు తో పాటు వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల ముప్పుపై విద్యార్థులకు అవగాహన!

### ప్రతిజ్ఞ చేయించిన ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం!!




**అక్షర విజేత, శివంపేట :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు శివ్వంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన అలవాటుగా మారుతుందని హెచ్చరించారు. ఒకసారి మత్తు పదార్థాలకు అలవాటుపడితే చదువు, ఆరోగ్యం, కుటుంబ సంబంధాలు అన్నీ దెబ్బతింటాయని తెలిపారు.విద్యార్థులు తమ విలువైన విద్యార్థి జీవితాన్ని చెడు అలవాట్లకు బలి కాకుండా జాగ్రత్తగా మలుచుకోవాలని సూచించారు. అలాగే మాదకద్రవ్యాల వల్ల శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా తీవ్రమైన సమస్యలు ఎదురవుతాయని చెప్పారు. చిన్న వయసులోనే సరైన మార్గదర్శకత్వం ఉంటే యువతను తప్పుదారికి వెళ్లకుండా నిలువరించవచ్చని అన్నారు మంచి స్నేహితుల్ని ఎంచుకోవడం, తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సూచనలను పాటించడం ద్వారా చెడు అలవాట్లకు దూరంగా ఉండవచ్చని వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులతో మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉంటామని, మత్తు పదార్థాల వినియోగాన్ని ప్రోత్సహించమని, ఇతరులను కూడా అటువైపు వెళ్లకుండా అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రతిజ్ఞ కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యాన్ని కలిగించేలా సాగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అవసరమైన మార్గనిర్దేశం చేశారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తమ ఇంటివద్ద నుండి బుక్ చేసుకొని సమీప డీలర్ లేదా సొసైటీలో యూరియా పొందవచ్చ



ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి విద్యాధరి.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండలంలో ఫర్టిలైజర్ అప్ ద్వారా యూరియా బుక్ చేసుకొని రైతులు విజయవంతంగా వివిధ సొసైటీల నుండి 267 రైతులు 716 యూరియా బస్తాలు ఇవాళ కొనుగోలు చేశారు. పిఎసిఎస్ మంగళ్ పల్లి పటేల్ గూడ, ఉప్పరిగూడ, పోల్కంపల్లి, దండుమైలారం సొసైటీలలో ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి విద్యాధరి తనిఖీ నిర్వహించారు. రైతులకు, సొసైటీ సిబ్బందికి ఈ సందర్భంగా యూరియా బుకింగ్ లో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఇప్పటినుండి బుకింగ్ నంబర్ ఉన్న రైతులకు మాత్రమే యూరియా ఇవ్వబడుతుందని తెలియచేసారు. రైతులు తమ ఇంటి వద్ద నుండి యూరియా బుక్ చేసుకొని తమ సమీప డీలర్ లేదా సొసైటీలో యూరియా పొందవచ్చని తెలిపారు. ఒకసారి బుక్ చేసుకుంటే మరుసటి రోజు వరకు చెల్లుబాటు అవుతుంది. ఈ లోపు తీసుకోలేకపోయి నట్లు ఐతే, రద్దు అయి, వేరే రైతులకు బుకింగ్ కు అందుబాటులోకి వస్తుంది. అప్ ద్వారా యూరియా లభ్యత వివరాలు సిటిజన్ లాగిన్ ఆప్షన్ ద్వారా సులభంగా తెలుసుకొని బుక్ చేసుకోవచ్చని తెలిపారు. అప్ లో బుకింగ్ చేసుకునే భూమి పట్టా పాస్ బుక్ కి ఫోన్ నెంబర్ మరినట్లు ఐతే వ్యవసాయ విస్తరణ అధికారులు వై.శ్రవణ్ కుమార్, ఎ.సృజన వద్ద సరి చేయించుకోవాలని తెలియచేసారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## "బిచ్కుంద" దీని రూటే సపరేటు

### అధికార పార్టీకి బిచ్కుందలో వరించని విజయం

### డబ్బు ఉన్నవారు కాదు...ప్రజల్లో విశ్వాసం ఉన్నవారే గెలుపు




**అక్షర విజేత బిచ్కుంద :** రాజకీయ చరిత్రలో బిచ్కుందకు ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. అధికారంలో ఉన్న పార్టీ ఏదైనా సరే, ఇక్కడి ప్రజలు తమ నిర్ణయాన్ని స్వేచ్ఛగా ప్రకటిస్తూ వస్తున్నారు. అందుకే బిచ్కుందను స్థానికులు గర్వంగా "రూటే సపరేటు" అంటూ చెప్పుకుంటారు. గతంలో గ్రామపంచాయతీగా కొనసాగిన బిచ్కుంద, తాజాగా మున్సిపాలిటీగా అవతరించింది. ఈ మార్పుతో తొలి మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. అయితే ఈ ఎన్నికలు సాధారణ పోటీగా కాకుండా, ప్రజల విశ్వాసాన్ని కొలిచే పరీక్షగా మారాయని చెప్పవచ్చు. ఇప్పటివరకు ఏ అధికార పార్టీకీ పూర్తిగా వరించని విజయం బిచ్కుంద ప్రత్యేకత. పార్టీ గుర్తులు, ప్రచార హడావుడి కంటే అభ్యర్థి వ్యక్తిత్వం, సేవా దృక్పథమే ఇక్కడ కీలకంగా మారుతోంది. "మాటలకన్నా చేసిన పని ముఖ్యం" అన్న భావన బిచ్కుంద ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. మున్సిపల్ హోదా రావడంతో అభివృద్ధిపై ఆశలు పెరిగాయి. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి సమస్యలపై ప్రజలు స్పష్టమైన హామీలు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చే వాగ్దానాల కంటే, అవి అమలయ్యే విధానంపైనే ప్రజల దృష్టి ఉందని స్థానికులు అంటున్నారు. బిచ్కుంద ప్రజల నాడి ఎవరికి చిక్కుతుందన్న ప్రశ్న ఇప్పుడు ప్రధాన చర్చాంశంగా మారింది. మున్సిపల్‌లో జెండా ఎగరవేసేది ఏ పార్టీ అయినా, ఆ విజయం ప్రజల విశ్వాసం లేకుండా సాధ్యం కాదన్నది వాస్తవం. ఎన్నికల ఫలితం ఏదైనా కావచ్చు. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం. బిచ్కుందలో అధికారం పార్టీ చేతుల్లో కాదు, ప్రజల తీర్పులోనే ఉంటుంది.

## బాల్యవివాహాలను నిర్మూలించుటకై అందరికీ అవగాహన కల్పించాలి



**అక్షరవిజేత బయ్యారం :** బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహసిల్దార్ అన్నారు.తెలంగాణ జిల్లాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ,షేర్ ఎన్జీవో సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన ప్రచార రథంను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం అమూల్యమని అన్నారు.బాల్య వివాహాలు పిల్లల చదువు,ఆరోగ్యం,అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని చెప్పారు.చదువు మధ్యలో ఆగిపోవడం జీవితాంతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బయ్యారం తహసిల్దార్ నాగరాజు అన్నారు.ప్రభుత్వం బాలికల అభ్యాసాన్ని ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను అందుబాటులోకి తెచ్చిందని గుర్తు చేశారు.2030 నాటికి బాల్య వివాహాలు లేని జిల్లాగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు.పిల్లలు అంకిత భావం క్రమ శిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం తాహసిల్దార్,రెవిన్యూ సిబ్బంది,పిఎసిఎస్ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,షేర్ ఎన్జీవో సంస్థ కో ఆర్డినేటర్ వసుంధర,కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్,రమేష్ సోమన్న,ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టపరంగా న్యాయం అందిస్తాం

### మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన చట్టపరంగా ప్రతి ఒక్కరికీ న్యాయం అందిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు మరియు పోలీసు సంబంధిత ఇబ్బందులను ఎస్పీ గారికి నేరుగా వివరించారు. ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, సమస్యలను సవివరంగా తెలుసుకున్నారు. ఫిర్యాదులపై సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కొన్ని కేసుల్లో ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి త్వరిత పరిష్కారం సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలని ఎస్పీ గారు తెలిపారు. ప్రజావాణి ద్వారా ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం పెరిగిందని అన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్పు పోటీలు

### ఎంపీడీవో రవికుమార్

### ఖమ్మం రూరల్,






**అక్షర విజేత ఖమ్మం :** గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రూరల్ మండలం ఎంపీడీవో రవికుమార్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఐదు కస్టర్ల సీఎం కప్పు పోటీలను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. కామంచికల్లు యంవిపాలెం చింతపల్లి తల్లంపాడు మంగళ గూడెం క్లస్టర్ల స్థాయి క్రీడాకారులు మండల స్థాయి పోటీలో పాల్గొంటారని ఆయన తెలిపారు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి పోటీల్లో పాల్గొనాలని ఆయన సూచించారు ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా మండల విద్యాశాఖ అధికారి యం శ్రీనివాస్ సర్పంచ్ మేకల సత్యనారాయణ ఉపసర్పంచ్ అనిల్ గొల్లపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు బొడ్డు కోటయ్య వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభ జరిగే స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మేడిపల్లి, జిల్లా కమిషనర్




**అక్షర విజేత చొప్పదండి :** చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో ఐదవ తేదీన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సోమవారం కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి సభా స్థలిని చొప్పదండి శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సామాన్య ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మమతా హాస్పిటల్ ఆధ్వర్యంలో అన్నారం గ్రామంలో వైద్య శిబిరం

### గ్రామీణులకు చేరువైన నాణ్యమైన వైద్య సేవలు



**అక్షర విజేత మెదక్ :** పాపన్నపేట మండలం అన్నారం గ్రామంలో మమత హాస్పిటల్ హైదరాబాద్ వారు గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో మమతా హాస్పిటల్ ఆధ్వర్యంలో అన్నారం గ్రామంలో ఘనంగా మెగా వైద్య శిబిరం (మెడికల్ క్యాంపు) నిర్వహించారు. ఈ క్యాంపుకు గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో సామాన్య వైద్యం, మహిళల ఆరోగ్యం, పిల్లల వైద్యం, షుగర్--బీపీ పరీక్షలు, కంటి పరీక్షలు తదితర విభాగాల్లో అనుభవజ్ఞులైన వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను కూడా ఉచితంగా అందజేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తరచూ కనిపించే దీర్ఘకాలిక వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. దూర ప్రాంతాలకు వెళ్లలేని పేద, మధ్యతరగతి ప్రజలకు ఇలాంటి మెగా క్యాంపులు ఎంతో ఉపయోగపడతాయని గ్రామస్తులు తెలిపారు. మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్యుల సేవలను వినియోగించుకున్నారు.

## నిప్పంటించుకుని యువకుడి ఆత్మహత్యాయత్నం.. పరిస్థితి విషమం!



**అక్షరవిజేత మామడ:** మండలంలోని న్యూ సాంగ్వి గ్రామానికి చెందిన సంతోష్ (23) సోమవారం నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఇంటిలోపల గొళ్ళెం పెట్టుకొని నిప్పంటించుకోగా.. 90 శాతం వరకు కాలినట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. 108 ఈఎంటి శేఖర్, పైలెట్ హఫీజ్ లు ప్రథమ చికిత్స చేసి నిర్మల్ ఆసుపత్రికి తరలించారు.

## జనసేన పార్టీ నుంచి తొలి బీ-ఫారం అందుకున్న ఏకైక అభ్యర్థి అశ్విని క్రిష్ణ



**అక్షర విజేత బెల్లంపల్లి :** పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ నుంచి తొలి బీ-ఫారం అభ్యర్థిగా 18వ వార్డు నుంచి అశ్విని కృష్ణ ఎంపికయ్యారు.జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ మంతెన సంపత్, మంచిర్యాల జిల్లా నాయకులు తన్నీరు మధుకర్ బెల్లంపల్లిలో అశ్విని కృష్ణ కు అధికారికంగా బీ-ఫారం అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, కాంట్రాక్టర్ బస్తీ 18వ వార్డు ప్రజలు భారీ మెజార్టీతో శ్రీమతి అశ్విని కృష్ణ ను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.జనసేన పార్టీ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి ప్రజల మద్దతు పెరుగుతుందని తెలిపారు.ఇందులో పి ఓ సి సభ్యులు సలిగంటి శ్రీనివాస్,మేకల పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ అభ్యర్థులకు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి తో కలిసి బీఫాంలు అందజేసిన తాతా మధుసూదన్





**అక్షర విజేత ఖమ్మం :** ఏదులాపురం మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పాలేరు మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ కందాళ ఉపేందర్ రెడ్డి తో కలిసి మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ మరియు ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శతాతా మధుసూదన్ బీఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు అభ్యర్థులకు బీఫారాలను అందించి, ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. పార్టీ శ్రేణులంతా ఐక్యమత్యంతో పనిచేసి, బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ మరియు ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ పట్నాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**అక్షర విజేత, చొప్పదండి :** చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో రామడుగు మండలంలోని వెంకట్రావు పల్లి గ్రామంలో ఈనెల మూడు, నాలుగు తేదీలలో జరుగు ఎల్లమ్మ పట్నాల సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమునుకలిసి వెంకట్రావుపల్లి గౌడ సంఘం నాయకులు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం శంకర్, రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జవాజి హరీష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అడ్వకేట్ కత్తి మధు గౌడ్,సోషల్ మీడియా కన్వీనర్ చొప్పదండి అనిల్, వేణు, గౌడ సంఘం నాయకులు దైవల తిరుపతి గౌడ్, పొన్నశీ మహేష్ గౌడ్,ఏపూరి శ్రీధర్ గౌడ్ ,నేరెళ్ల సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న జాతరతో భక్తిమయంగా మారిన భౌరంపేట్





**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్ గ్రామం మల్లన్న జాతర సందర్భంగా శ్రద్ధా-భక్తులతో భక్తిమయంగా మారింది. జాతరలో భాగంగా సోమవారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మల్లన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు మాట్లాడుతూ, మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఇలాంటి సంప్రదాయ పండుగలు మన సంస్కృతి, ఐక్యతకు ప్రతీకలని పేర్కొంటూ, తరతరాలకు ఈ ఆచారాలు కొనసాగాలని అన్నారు.అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని మాజీ కౌన్సిలర్ శంభిపూర్ కృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నదానం స్వీకరించారు.ఈ జాతర కార్యక్రమంలో భౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్వి. సురేందర్ రెడ్డి, పోలీస్ గోవింద్ రెడ్డి, ధర్మారెడ్డి, మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని జాతరను విజయవంతం చేశారు.జాతరను ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

### కుడితి సాయి ప్రియా నరసింహారెడ్డి



**అక్షర విజేత మరిపెడ :** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి కుడితి సాయి ప్రియా నరసింహారెడ్డి సోమవారం ఇంటింటిని విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు.13వ వార్డులోని కాంగ్రెస్ బజారులో ప్రజలను నేరుగా కలుస్తూ తనకు మద్దతు తెలపాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రునాయక్ సారథ్యంలో వారి సూచనల తో 13వ వార్డు వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని, తమను భారీ మెజార్టీతో గెలిపించాలని, 13వ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు, వార్డులో ఉన్న ప్రజా సమస్యలను తమ సొంత సమస్యలుగా భావించి ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇంటింటికి సన్న బియ్యం, కళ్యాణ లక్ష్మి, రైతులకు రుణమాఫీ, క్వింటాకు 500 రూపాయల బోనస్, వంటి పథకాలు అద్భుతంగా అమలవుతున్నాయని అన్నారు. అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు.వారి వెంట, ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, ఉప్పల మధు, కుడితి వెంకట్ రెడ్డి, చింతల వెంకన్న, లక్ష్మారెడ్డి, ఉప్పల సత్యం, దేవరశెట్టి కృష్ణమూర్తి, ముదిరెడ్డి నరేష్, గంధసిరి కృష్ణమూర్తి, దేవరశెట్టి శ్రీకాంత్, మధు, భాస్కర్, వెంకటేశ్వర్లు, దేవరశెట్టి నిర్మల్ రాజు, ఉపేందర్, మహిళా కార్యకర్తలు భయ్యా నిర్మల, సుభద్ర, నరసమ్మ, దేవరశెట్టి ధనమ్మ, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి ఎల్లప్పుడూ సేవకురాలిగా ఉంటా..

### చేతి గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలి

### కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి బానోత్ పార్వతీ చిన్నా నాయక్.



**అక్షర విజేత మరిపెడ :** నాకు కౌన్సిలర్ గా ఒక్కసారి అవకాశం ఇవ్వండి సేవకురాలిగా ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవ చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి బానోత్ పార్వతీ చిన్నా నాయక్ అన్నారు. సోమవారం ఆమె మరిపెడ మున్సిపాలిటీ లోని 10వ వార్డులోని మరిపెడ ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముమ్మరంగా ఇంటింటా ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పార్వతీ చిన్నా మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ వల్లనే వార్డు అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు,సన్న బియ్యం,200ల యూనిట్ల ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్,ఉచిత బస్ ప్రయాణం ప్రవేశపెట్టి మహిళా అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ సహకారంతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో అమృనాయక్ ఇదయ, రామస్వామి,చంద్రయ్య, ఆటో రాములు,యూత్ అధ్యక్షులు రంజిత్,గుగులోత్ మోహన్,ఇస్లావత్ రమేష్, సందీప్, శ్రీకాంత్,బానోత్ నరేష్,గూగులోత్ బాధ, బానోత్ మల్సూర్,బానోతు ఏరియా,బానోతు సుక్య, భూక్య నాగ,ఎస్సీ కాలనీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా షీ టీం ద్వారా 83 హాట్స్పాట్లలో 24 అవేర్నెస్ ప్రోగ్రాముల నిర్వహణ

### మహిళలు ర్యాగింగ్ ఈవ్టీజింగ్ హింసకు గురి అయినట్లయితే జిల్లా షీ టీమ్ ను సంప్రదించండి జిల్లా ఎస్పీ నితిక పంత్

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ జిల్లాలోని మహిళలు యువతులు బాలికలు ఎవరైనా హింసకు గురి అయినట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ నితిక పంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు మహిళలు చిన్నపిల్లల రక్షణ కోసం షీటీం యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు విద్యార్థినులు మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు కళాశాల పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్ ఈవీ టిజింగ్ ఫోక్సో షీటీం యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై షీ టీం భరోసా టీం మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఏదైనా హింసకు గురి అయినట్లయితే షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు జిల్లా వ్యాప్తంగా జనవరి నెలలో షీటీం ద్వారా 83 హాట్స్పాట్ ప్రదేశాలను గుర్తించినట్టు 24 అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించామని మరియు మొత్తం 11 పిర్యాదులు రాగ 3 కేసుల్లో ఎఫ్.ఐ.ఆర్ నమోదు కాగా 7 రెడ్ హ్యాండెడ్ పిర్యాదులు 1 పిర్యాదులో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు చిన్న పిల్లలు మహిళల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్ వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫొటోలు వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు ఎవరైనా మహిళలు పిల్లలు హరాష్మెంట్ గురి అయినట్లు గమనిస్తే పోలీసులను నేరుగా సంప్రదించలేని వారు షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు జిల్లా వ్యాప్తంగా రెండు షి టీమ్ లు పనిచేస్తున్నాయని ఆసిఫాబాద్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670564 కాగజ్ నగర్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670565 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు



# కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ప్రజలకు విశ్వాసం లేదు అందెల







**అక్షర విజేత మహేశ్వరం :** చేరికలతో కిక్కిరిసిన మహేశ్వరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో మహేశ్వరం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలం రోజు రోజుకీ పెరుగుతోందని, కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలపై ప్రజలు పూర్తిగా నమ్మకం కోల్పోయారని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు, అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్పేట్ సర్కిల్, ప్రశాంత్ హిల్స్ డివిజన్కు చెందిన కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్ నరేందర్ కుమార్‌లి తో పాటు 500 మంది కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయక్, తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో బీజేపీ అధ్యక్షులు బిక్షపతి చారి, ముఖేష్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు, సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా శ్రీరాములు, వారికి పార్టీ కండువా కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం శ్రీరాములు, మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, అలాగే మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధిలో స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్రా రెడ్డి, ఘోరంగా విఫలమయ్యారని తీవ్రస్థాయిలో విమర్శించారు. నియోజకవర్గంలో ఏ కాలనీకి వెళ్లినా డ్రైనేజీ సమస్యలు, రోడ్ల దుస్థితి స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. కనీస మౌలిక వసతులు కూడా లేని పరిస్థితి నెలకొందని, నియోజకవర్గ ప్రజలు నరకం అనుభవిస్తున్నారని మండిపడ్డారు. మహేశ్వరం నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలన్నింటిని గాలికి వదిలేసి, స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్రా రెడ్డి, రాజేంద్రనగర్ చేవెళ్ల నియోజకవర్గాల్లో రాజకీయాలు చేయడంలో బిజీగా ఉన్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. తమ నియోజకవర్గ ప్రజల బాధలు పట్టించుకోకుండా ఇతర ప్రాంతాల్లో రాజకీయ ప్రయోజనాల కోసం తిరగడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలను గాలికొదిలి స్వప్రయోజన రాజకీయాలు చేస్తున్న పార్టీలకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, నాయకత్వంలో దేశవ్యాప్తంగా అభివృద్ధి జరుగుతుండగా, అదే స్ఫూర్తితో తెలంగాణలో కూడా బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు ముందుకు వస్తున్నారని శ్రీరాములు,పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి , రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, బిజెపి ప్రధాన కార్యదర్శులు, మాజీ కార్పొరేటర్లు, బిజెపి సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.



# యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు మరియు డీలర్లకు అవగాహన

**అక్షర విజేత మాసాయిపేట :** మాసాయిపేట మండల వ్యవసాయ అధికారిని కవిత ఆధ్వర్యంలో యూరియా కొనుగోలు బుకింగ్ యాప్ పై రైతులకు, డీలర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ రైతులు యూరియా కొనుగోలు యాప్ లో బుకింగ్ చేసుకున్న యూరియాను జిల్లాలో ఏ షాప్ లో నైనా కొనుగోలు చేసుకోవచ్చునని బుకింగ్ చేసుకున్న 24 గంటలు లోపు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా యూరియా అమ్మే ప్రతి డీలర్ ఈ యాప్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని ఆదేశించారు. మొబైల్లో ప్లే స్టోర్ నందు ఈ యాప్ వివరాలు అందుబాటులో ఉన్నందున అందరూ డౌన్లోడ్ చేసుకొని యూరియా కొనుగోలు అమ్మకాలు జరపాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రజిత, డీలర్ మహేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాను

## ఐదో వార్డు బిజెపి అభ్యర్థి సల్ల అన్నపూర్ణ శ్రీనివాస్.



**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో బిజెపి అభ్యర్థి సల్ల అన్నపూర్ణ శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.ఈ ప్రచారంలో ఐదో వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని ప్రజల నుంచి తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ బిజెపి అభ్యర్థికి విన్నవిస్తున్నారు మాకు ఇల్లు సరిగా లేవని రేషన్ కార్డులు లేవని పెన్షన్లు రావడంలేదని వీధి దీపాలు సరిగా వెలగడం లేదని డ్రైనేజీ సరిగా లేదని రేషన్ కార్డులు లేవని అనేక సమస్యలు విన్నవిస్తున్నారు. ఈ ఎన్నికల సందర్భంగా ఐదో వార్డు బిజెపి అభ్యర్థి సల్ల అన్నపూర్ణ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మమ్మల్ని గెలిపిస్తే మీ సమస్యలన్నీ తీరుస్తామని తెలియజేశారు. సల్ల అన్నపూర్ణ శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా ఆరు గారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇస్తామని రేషన్ కార్డులు ఇస్తామని పెన్షన్ రాని వారికి పెన్షన్ ఇస్తామని ఆడ కూతురు పెళ్లి అయితే తులం బంగారం ఇస్తామని మహిళలకు స్కూటీలు ఇస్తామని రైతు భరోసా కింద 15 వేల రూపాయలు ఇస్తామని , రైతు కౌలుదారులకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ఉచితంగా గ్యాస్ ఇస్తామని , వృద్ధులకు , వితంతువులకు 2016 రూపాయల నుంచి 4016 రూపాయల పెన్షన్ ఇస్తామని వికలాంగులకు 4000 నుండి 6000 రూపాయల పెన్షన్ ఇస్తామని మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని ఓటర్లు ఆవేదనలతో రగిలిపోతున్నారన్నారు. అంతేకాకుండా పది సంవత్సరాలపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వము ప్రజల సమస్యలు గాలికి వదిలేసి ఫామ్ హౌస్ కే పరిమితమై ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐదో వార్డు బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలి

## కాంగ్రెస్ పార్టీ నాయకులు

## ఎర్ర కృష్ణ జాంభవ్

**అక్షరవిజేత, దేవరకొండ :** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా, పట్టణాల్లో సుస్థిరమైన అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల కొనసాగాలంటే దేవరకొండ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు అత్యధిక మెజారిటీతో ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్ పట్టణ ప్రజలను కోరారు తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పట్టణాలకు కూడా విస్తరించాలని, దానికి మున్సిపల్ సంస్థల్లో కాంగ్రెస్ బలమైన ప్రాతినిధ్యం అవసరమని వివరించారు ముఖ్యంగా దేవరకొండ పట్టణంలో రోడ్లు, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో ఇప్పటికే దేవరకొండ నియోజకవర్గంలో పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, రోడ్ల నిర్మాణం, పరిశుభ్రత కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు వంటివి ఎమ్మెల్యే నిరంతర ప్రయత్నాల ఫలితంగా జరుగుతున్నాయని, ఈ కృషిని మరింత బలోపేతం చేయడానికి మున్సిపల్ కౌన్సిల్‌లో కాంగ్రెస్ ఆధిపత్యం అవసరమని వివరించారు పట్టణ ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని, అభివృద్ధి పథంలో ఉన్న దేవరకొండను మరింత ఆధునిక, సుస్థిరమైన నగరంగా మార్చేందుకు కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పట్టణ ప్రజలను కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, వృద్ధాప్య భద్రత వంటి పథకాలు పట్టణ ప్రజలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, వీటిని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి మున్సిపల్ కౌన్సిల్ లో కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చాలని ఆయన తెలిపారు దేవరకొండ పట్టణ ప్రజలు తమ సమస్యలను గుర్తించి, అభివృద్ధి దిశగా అడుగులు వేసే కాంగ్రెస్ అభ్యర్థులకు అండగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



# చీకటి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన







## ఎడ్ల బండ్ల పోటీలను ప్రారంభించిన శ్రీరాములు

## అందెల శ్రీరాములు యాదవ్

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని పులిమామిడి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన స్వయంభు శ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి, వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు, శ్రీ వెంకటేశ్వర స్వామి,వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పులిమామిడి గ్రామ సర్పంచ్ ఎంబడి రమేష్ తన పాలకవర్గంతో కలిసి శ్రీరాములు ని ఘనంగా స్వాగతించి సత్కరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎడ్లబండ్ల పోటీలను శ్రీరాములు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు, మాట్లాడుతూ గ్రామీణ సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణలో ఇలాంటి పండుగలు, ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. స్వయంభు శ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి వారి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో, సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ పాపగల్ల రాములు, వార్డు సభ్యులు అనురాధ, రవి, వెంకటయ్య, మల్లేష్, అంజయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, ప్రవీణ్, సాయి, బూత్ అధ్యక్షులు బండ నగేష్, మహేష్, బిజెపి సీనియర్ నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం రోజున పనులు ప్రారంభోత్సవం.!

## శివంపేట సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్!!

**అక్షర విజేత,శివంపేట :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శివంపేట మేజర్ గ్రామపంచాయతీ శివంపేటలో ఉపాధి హామీ పథకం పనులను శివంపేట స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ గారి మల్లేష్ తో కలిసి ఉపాధి హామీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ఆవిర్భవించిన రోజునే మనము శివంపేటలో పనులు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 2006 ఫిబ్రవరి 2, పదవ ప్రణాళికలో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామంలో ప్రారంభించారని గుర్తు చేశారు. ఒక ఆర్థిక సంవత్సరంలో నైపుణ్యంలేని నిరుపేద, పేద, మధ్యతరగతి, కుటుంబాలకు వంద రోజుల పని కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు సర్పంచ్ వెంకటేశ్వర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేష్, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, మరియు ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అవగాహన



**అక్షర విజేత :చిగురుమామిడి:** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కరీంనగర్ రీజినల్ మేనేజర్ అదేశంతో నాబార్డ్ వారి ఆర్థిక సహాయముతో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నవాబుపేటలో నిర్వహించారు.ఈ సందర్భంగా కళాజాత బృందంచే వీధి నాటిక జానపద గీతాలు,మ్యాజిక్ షో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.కరీంనగర్ జిల్లాలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకుల ప్రాంతాలలో ప్రజలకు బ్యాంకు స్కీమ్స్ కేంద్ర ప్రభుత్వం అందించే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన,ప్రధానమంత్రి సురక్ష,అటల్ పెన్షన్ యోజన పథకం,ఎన్పీఎస్ వాత్సల్య ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్,సైబర్ మోసాల నుండి జాగ్రత్తలు వహించి ఓటిపి ఎవరికి తెలియపరచవద్దని తెలిపారు.డిజిటల్ అరెస్టులు నమ్మవద్దని ఏపీకే ఫైల్స్ బ్లూ రంగులో ఉండే యాప్ ను ప్రెస్ చేయవద్దని ఆన్లైన్ యాప్ లను డౌన్లోడ్ చేయకూడదని కళాకారులు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సౌమ్య మృతికి సంతాపంగా కొవ్వొత్తుల శ్యాంతి ర్యాలీ






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గత నెల 23 న గంజాయి స్మగ్లర్ల అమానుష దాడిలో తీవ్రంగా గాయపడి, నిమ్స్ ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతూ... తుది శ్వాస వదిలిన, ఎక్సైజ్ మహిళ కానిస్టేబుల్ కుమారి గాజుల సౌమ్య కి సంతాప సూచకంగా , కొవ్వొత్తుల శాంతి ర్యాలీ నిర్వహించారు. టీఎన్జీవో ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ అధ్యక్షతన, సోమవారం టీఎన్జీవో జిల్లా కార్యాలయం నుండి ఎన్టీఆర్ చౌరస్తా, కోర్టు చౌరస్తా మీదుగా నగరంలోని ప్రధాన కూడలీల గుండా అమర్ రహే... గాజుల సౌమ్య.. అమర్ రహే.... అంటూ నినాదాలు చేశారు. అనంతరం 2 నిమిషాలు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సుమన్ కుమార్ మాట్లాడుతూ ధీరవనిత కుమారి గాజుల సౌమ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరుస్తూ, టీఎన్జీవో సంఘం వారి కుటుంబానికి అండగా ఉంటుందని, దాడికి పాల్పడిన దోషులను చట్టరీత్యా వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రమన్ రెడ్డి, టీఎన్జీవో కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, మచ్చుకూరి సతీష్, జిల్లా సహాధ్యక్షులు చిట్టి నారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అతీక్‌అహ్మద్, కేపీ సునీత, మంజుల, జాఫర్ హుస్సేన్, మాణిక్యం, పురుషోత్తం, అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, వివిధ యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు జ్ఞానేశ్వర్, సృజన్ కుమార్, సూర్య ప్రకాష్, విశాల్, నాగేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, క్లాస్ ఫోర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్, అన్ని శాఖల ఉద్యోగులు, మహిళా ఉద్యోగ సోదరీమణులు అధిక సంఖ్యలో హాజరై, ఆ వీరవనితకు ఘనంగా నివాళులు అర్పించారు.

# అక్రమంగా తరలిస్తున్న ఆవులను పట్టివేత





**అక్షర విజేత, ములకలపల్లి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పొగళ్ళపల్లి గ్రామ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న 14 ఆవులను బజరంగ్ దళ్ కార్యకర్తలు శనివారం పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాంతం నుండి గోదావరి నది దాటించి, అక్రమ మార్గంలో తిరువూరుకు ఈ గోవులను తరలిస్తుండగా బజరంగ్ దళ్ కార్యకర్తలు గుర్తించి అడ్డుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, వారు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. సరైన అనుమతులు లేకుండా తరలిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. గోశాలకు తరలింపు పట్టుబడిన 14 ఆవులను సురక్షితంగా పాల్వంచలోని అన్నపూర్ణ గోశాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా గోరక్షా ప్రముఖ్ బొమ్మగాని దేవేందర్, పొన్నూరు భానుతేజ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు. అక్రమ గో రవాణాను అరికట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# కోట గుళ్ళు శివరాత్రి మహోత్సవాలకు అంకురార్పణ

## ఆలయ పోషకులకు

## కళ్యాణ పత్రిక అందజేత



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఈనెల 15 ఆదివారం నుండి, 17 మంగళవారం , వరకు మూడు రోజులపాటు నిర్వహించే శివరాత్రి మహోత్సవాలకు అంకురార్పణ జరిగింది. సోమవారం ఆలయ పోషకులు లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ రాజేశ్వరప్రసాద్ లలిత దేవి దంపతులు, డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులకు కళ్యాణ పత్రికను కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అలయ అర్చకులు బూరుగుపల్లి మఠం గంగాధర్, జూలపల్లి నాగరాజు లు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పోషకులకు ఆశీర్వచనాలు అందజేశారు.



# దైవ సేవకులు పీజే దాసన్ మృతి



**అక్షర విజేత. దేవరపల్లి :** దైవ సేవకులు. గణపవరం మండలం భువనపల్లి గ్రామంలో షాలేమ్ ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు పల్లెకొండ పి జై దాసన్ అనారోగ్యంతో రాయవల్లూరు సిఎంసి.హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. ఆయన స్వగృహమైన భువనపల్లిలో సోమవారం భూస్థాపన కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి. తెలంగాణ రాష్ట్రం నుండి దైవజనులు పాల్గొని చేసిన సేవలను కొని ఆడారు. హెబ్రోను సహవాస దైవజనులు. మీ కుటుంబ సభ్యులు. సంఘ సభ్యులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పల్లికొండ డాసన్ సేవకుడుగా ఉంటూ, అస్సాం, త్రిపుర, రాజస్థాన్, వంటి రాష్ట్రాలలో ను నేపాల్ దేశశీ లో దేవుని సువార్త నిమిత్తము జైలు జీవితం గడిపారు. టీవీ వర్తమానికులు కల్వరి దర్శనం జైపాల్ (చెన్నై) రేలంగి విలియంకేరి. తోయవ్వన దశలో మంచి డెడికేషన్ తో పట్టుదలతో సువార్త పరిచర్య చేశారు.మ్యారేజ్ చేసుకోకుండా పౌల్ తరహా సేవలో ఉండే ఆయన కు వివాహం అనంతరం యోబు మాదిరి కష్టాల్లో చుట్టి ముట్టినా దేవుని పరిచర్య ను విడిచి పెట్టలేదు మిషనరీ పరిచర్య చేస్తూ సువార్త అందని ప్రాంతాలలో ఆయన క్యాంప్స్ కండక్ట్ చెయ్యడం, ఫ్రెండ్స్ అండ్ రెలెటివ్స్ అంటూ కుటుంబపరంగా సువార్త కూడికలు ఏర్పాటు చేసేవారుఫ్యామిలీ, ఫ్రెండ్స్.గ్రూప్ ల ద్వారా సువార్తను ఆయన అందించేవారు. పీజే దాసన్ మృతితో భువనపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# బీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ



**అక్షర విజేత బెల్లంపల్లి :** మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముప్పై నాలుగు వార్డులకు జరుగుతున్న ఎన్నికల్లో రెండు వార్డుల నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, ఆరో వార్డు నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భాస్కరి శ్రీలత, పంతొమ్మిదో వార్డు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి నాషీన్ మహమ్మద్ తమ నామినేషన్లను నిర్ణీత గడువులో ఉపసంహరించుకున్నారు.నామినేషన్ల ఉపసంహరణల అనంతరం ఆయా వార్డుల్లో పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మిగిలిన ప్రక్రియలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం కొనసాగుతున్నాయని మున్సిపల్ కమిషనర్ స్పష్టం చేశారు.

# మొదటి వార్డులో జోరుగా కొనసాగుతున్న ప్రచారం

## కాంగ్రెస్ అభ్యర్థి:కప్ప మమత మహేష్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కప్ప మమత మహేష్ సోమవారం వార్డులో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కప్ప మమత మహేష్ మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆశీర్వాదంతో 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉన్నామని తెలిపారు. ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చామని, వార్డులోని ప్రతి సమస్యను తమ సొంత సమస్యగా భావించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవ చేస్తాం అన్నారు. అర్హులైన పేదలకు వృద్ధాప్య పింఛన్లు ఇప్పిస్తాం. అలాగే, నిరుపేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు వచ్చేలా కృషి చేస్తాం అన్నారు. వార్డులో నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణం చేపడతాం. అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేస్తాం అన్నారు. వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం అన్నారు. కావున 1వ వార్డు ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తు పై వేసి,భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## నాగారం శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక



**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం నాగారం పరిధిలోని శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి దేవస్థానం సమితి రి. నెం. 386/2004,నాగారం గ్రామం, కీసర మం ". మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా 500083 తెలంగాణ రాష్ట్రం.నూతన కమిటీ ఏర్పాటు. మాఘ పౌర్ణమి 01-02-2026 ఆదివారం నాడు దేవాలయపు పాత కమిటీని నిష్క్రమింప చేసి. కొత్త కమిటీ నిర్వాహక సభ్యులను ఎన్నుకోవడం జరిగింది., ఇక ముందు దేవాలయంలో జరగబోయే కార్యక్రమాలు ఈ కొత్త కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరుపబడును. దేవాలయ కమిటీ సభ్యులు: ఆలయ స్థల దాత ఉప్పలోజి రామచంద్ర చారి, వ్యవస్థాపక అధ్యక్షులు కొట్టే అనిల్ కుమార్, అధ్యక్షులు ఉప్పలజి మురళి చారి, ప్రధాన కార్యదర్శి టీ.మాధవ్, ఉపాధ్యక్షులు ఎం. వినోద్, కోశాధికారి బి.రామచంద్రరావు, కార్యవర్గ సభ్యులు: కె. చంద్రమౌళి యాదవ్, పల్లపు సాంబయ్య,కె. విజయ్ కుమార్ ఎం. నాగేంద్ర,వర్కింగ్ మెంబర్ బి శరణ్ కుమార్ శాస్త్రి ఆలయ అర్చకులు.

## పిట్లం గ్రామ పంచాయతి పాలక వర్గ సమావేశం!



**అక్షర విజేత పిట్లం 2 :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం పిట్లం గ్రామ పంచాయతి కార్యాలయం లో సోమవారం పంచాయతి పాలక వర్గ సమావేశం సర్పంచ్ కుమ్మరి శేఖర్ అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశంలో గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టుట గురించి ,మురికి కాల్వల నిర్మాణం ,గ్రామంలో అభివృద్ధి పనుల గురించి పంచాయతి ఆదాయ ,వ్యయముల గురించి చర్చించారు. గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటుకు, స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించి వారం రోజులలో ఎక్కడ కూడా చీకటి లేకుండా చర్యలు చేపట్టాలని, చర్చించారు. గ్రామంలో కొంతమంది పంచాయితీ స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని, వాటిని ఆపివేయాలని వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శును కోరడం కోసమేరుపు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అవేజ్, వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## హోరేబ్ పెంతుకోస్తు మినిస్ట్రీస్ పెద్దమనిగల్ ఆధ్వర్యంలో ఉపవాస పండుగలు





**అక్షరవిజేత,దేవరకొండ :** హోరేబ్ పెంతుకోస్తు మినిస్ట్రీస్ పెద్దమనిగల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 17 వ,వార్షిక అద్భుత మనోహర ఉపవాస పండుగలు గత 12 రోజులు నుండి ప్రారంభమై ఆదివారంతో ముగించబడ్డాయి ఈ పండుగలలో వందలాది మంది విశ్వాసులు పాల్గొని యేసుప్రభు వు యొక్క దీవెనలు పొందుకున్నారు. వీరిని ఉద్దేశించి మినిస్ట్రీస్ వ్యవస్తాపక అధ్యక్షులు పాస్టర్ సునీలు కుమార్ మాట్లాడుతూ ఈ పండుగలు గత 17 సంవత్సరాలు గా జరుపుకుంటు వివిధ గ్రామాల,మండలాల,జిల్లాల నుండి పాల్గొంటు ప్రభువు యొక్క దీవెనలకు పాత్రులు అవుతున్నారు.భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరు శాంతి, సమాధానం,సంతోషంగా ఉండాలని ప్రార్ధనలు చేసారు.ఉపవాసం అంటే దేవునితో మాట్లాడడం అని చెప్పారు.ఈ పండుగలలో వివిధ గ్రామాల సర్పంచులు కేతావత్ అంబాలిరవీందర్ నాయక్, పులికంటి సుధాకర్,దూద బావోజీ,బాణావత్ రవీందర్,మాజీ ఎంపీటీసీ లోకాసాని కృష్ణయ్య, మురళీకృష్ణ హేమ్లానాయక్, రజనికుమార్,ఏలిజర్ల శ్రీను, వార్డు మెంబర్లు,సంఘసభ్యులు అయినటువంటి ఏసురత్నం, పాలరాజు,హోసన్నా,జగన్, డేవిడ్, స్టీఫెన్,శాంసన్,రాజు, రూబెన్,శాంతికుమార్, నాతనేలు,విశ్వసులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అంగన్వాడి సెంటర్లలో బాలింతలకు పోషకాహారాలపై అవగాహన సమావేశం





**అక్షర విజేత పిట్లం 2 :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కంబపూర్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్లలో బాలింతలు, గర్భిణీ స్త్రీలకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణీలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వివరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సుజాత, అంగన్వాడి టీచర్ సుజాత హాజరయ్యారు. అనంతరం గ్రామ సర్పంచ్ చేత బాలింతలకు గుడ్లు, బాలామృతం తదితర పోషకాహార సామగ్రిని పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ తల్లి ఆరోగ్యం బాగుంటేనే శిశు వు ఆరోగ్యంగా ఎదుగుతాడని, ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, గ్రామ మహిళలు, బాలింతలు పాల్గొన్నారు.

# కేసి తండాలో విషాదం







### కొత్వాల్ చెర్వులో ఈతకు వెళ్లి ఇద్దరూ విద్యార్థులు మృతి

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల పరిధిలోని కొత్వాల్ చెర్వు (కేసీ) తండాలో విషాద ఘటన చోటుచేసుకుంది. తండా పక్కనే ఉన్న చెర్వులో ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థుల్లో ఇద్దరు చెర్వులో మునిగి మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం, రిషి, బద్రినాథ్ అనే విద్యార్థులు మరో బాలుడితో కలిసి చెర్వులో ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో రిషి, బద్రినాథ్ లోతులోకి వెళ్లి నీటిలో మునిగిపోయారు. ఈ ఘటనను గమనించిన మూడో బాలుడు భయంతో అక్కడి నుంచి ఇంటికి పరుగెత్తి విషయం చెప్పాడు. సమాచారం అందుకున్న మహేశ్వరం పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. తెల్లవారుజామున ఉదయం 6 గంటల సమయంలో ఇద్దరి మృతదేహాలు చెర్వులో నుండి వెలికితీశారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాలను పరామర్శించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి





**అక్షర విజేత గజ్వేల్:** గజ్వేల్ పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్నం,పాలకూర పప్పు,వంకాయ ఆలుగడ్డ టమాటా కూరలను పరిశీలించారు. పిల్లలకు భోజనం నెయ్యి వండించాలని వంట సిబ్బందిని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు సరుకులు ఇవ్వగానే రాయాలని ఒకే సారి రాస్తాను అని నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థుల హాజరు ప్రకారం అందరికీ ఆహారం సరిపోయే విధంగ రుచికరంగా వండాలని, పిల్లలకు మరల అన్నం కూరలు వారు కూర్చున్న వద్దకు వెళ్లి వడ్డించాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించారు. ఆహారం బాగా నమిలి తినాలని తినేటప్పుడు మాట్లాడకూడదని ఒక్క మెతుకు కూడా పడేయకూడదని, ఆహారం సరిపోయేంత తింటేనే శారీరకంగా దృఢంగా ఉంటారని రోజు చదువుతో పాటు ఆటలు సైతం ఆడాలని విద్యార్థులకు తెలిపారు. పిల్లలకు భోజనం, వసతి, చదువు విషయం లో రాజీ పడవద్దని మంచి క్రమశిక్షణ తో విద్యాబుద్ధులు నేర్పించాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు.

# సీట్ నోటీస్కు కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు

### బిఆర్ ఎస్ నాయకులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి కాదు కాకి ఈశ్వర్ ముదిరాజ్

### బీఆర్ఎస్ పార్టీని బొంద పెడతాం,చట్టం తన పని తాను చేస్తుంది మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాకి ఈశ్వర్ ముదిరాజ్, మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి, ని విమర్శించే స్థాయి.కాంగ్రెస్ పార్టీ కి సీట్ నోటీస్ కు పార్టీకి సంబంధం లేదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, అన్నారు.మహేశ్వరం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాట్లాడుతూ.బీఆర్ ఎస్ పార్టీ నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి,విమర్శించే స్థాయి లేదన్నారు.చట్టం తన పని తాను చేస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా కెసిఆర్, పరిపాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు,అందుతున్నాయన్నారు.గత 10 సంవత్సరాల మీ కాలంలో ఒక రేషన్ కార్డు. పేదలకు ఇండ్లు. ఉచిత కరెంట్. ఉచిత గ్యాస్. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి, ఆధ్వర్యంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు . ఉచిత కరెంట్. ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది ఇలా ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేశాము. ఇవన్నీ గుర్తుంచుకొని ఇప్పటికైనా మా పార్టీ పైన విమర్శలు చేసే అధికారం ధర్నాలు చేయడం ప్రజలను ఇబ్బందికి గురి చేయడం. ప్రజలను మభ్య పెట్టనందుకు నిరసనలు. బి ఆర్ఎస్ పార్టీ మానుకోవాలని కానీ బి ఆర్ ఎస్ నాయకులకు కానీ కాంగ్రెస్ పార్టీపై మాట్లాడే అధికారం లేదని సవాల్ విసిరారు. ఇంకా చెప్పుకుంటూ పోతే మహేశ్వరంగ్రామంలో,దేవాదాయ,ప్రభుత్వ భూములను కబ్జా చేసి లే అవుట్ వేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీ10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు మహేశ్వరం గ్రామంలో ఏమి అభివృద్ధిచేశారోచెప్పాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 2 సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.మహేశ్వరం లో బీ ఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కబ్జాలు జరిగాయన్నారు. మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్పంచిగా గెలిస్తే ఇలాంటి అక్రమాలు ఇంకెన్నో బయటికి తీస్తారని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమ్మక్కై తన పార్టీ అభ్యర్థిని గెలిపించుకున్నారు. నేను ఓడిపోయిన ప్రజల కోసం ఎప్పుడు పోరాడుతూనే ఉంటానని కాకి ఈశ్వర్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వత్తుల రఘుపతి. దేవాదాయ చైర్మన్ అల్లె కుమార్. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎం ఏ జావిద్. అల్లే బిక్షపతి. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మండల చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్. ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్. కాంగ్రెస్ పార్టీ నాయకులు గోల్కొండ సాంబయ్య. పుట్ల గారి చందు. గదగూటి మహేందర్ ముదిరాజ్. కాకి మల్లేష్ ముదిరాజ్. మోతే యాదయ్య. గగనం ఆంజనేయులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన కేంద్ర బడ్జెట్

### టీపీటీఎఫ్ కామారెడ్డి జిల్లా విమర్శ




**అక్షర విజేత కామారెడ్డి 2 :** కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ప్రవేశపెడుతున్న బడ్జెట్ల్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) కామారెడ్డి జిల్లా విభాగం విమర్శించింది. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.53.5 లక్షల కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యారంగానికి కేవలం రూ.1,39,289 కోట్ల నిధులు మాత్రమే కేటాయించారని, ఇది మొత్తం బడ్జెట్లో కేవలం 2.6 శాతం మాత్రమేనని టీపీటీఎఫ్ పేర్కొంది. గత ఏడాది కూడా ఇదే స్థాయిలో నిధులు కేటాయించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం మరోసారి స్పష్టమైందని తెలిపారు. ప్రాథమిక, ఉన్నత మరియు విశ్వవిద్యాలయ విద్యా రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి తోడ్పడేలా విద్యను అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లాల్సిన తరుణంలో, కేంద్ర ప్రభుత్వం అరకొర నిధులు కేటాయించడం వల్ల విద్యారంగానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని టీపీటీఎఫ్ హెచ్చరించింది. ఒకవైపు నూతన జాతీయ విద్యా విధానం ద్వారా విద్యారంగంలో సమూల మార్పులు తీసుకువస్తామని ప్రకటిస్తున్న పాలకులు, మరోవైపు బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం చిత్తశుద్ధి చూపడం లేదని ఆరోపించింది. ప్రభుత్వ పాఠశాలలు, యూనివర్సిటీల్లో సౌకర్యాల కొరత, ఉపాధ్యాయుల కొరత, నిధుల లేమి వంటి సమస్యలు తీవ్రమైన నేపథ్యంలో ఈ బడ్జెట్ నిరాశపరిచే విధంగా ఉందని టీపీటీఎఫ్ పేర్కొంది. విద్యారంగాన్ని కార్పొరేట్ ప్రైవేట్ శక్తులకు, ప్రైవేట్ యూనివర్సిటీలకు ధారా దత్తం చేయాలనే ఉద్దేశంతో గత 12 ఏళ్లుగా విద్యకు అతి తక్కువ నిధులు కేటాయిస్తున్నారని విమర్శించింది. పీఎం శ్రీ పథకం పేరుతో కొన్ని పాఠశాలలకు మాత్రమే అధిక నిధులు కేటాయించి ఇతర పాఠశాలల విద్యార్థుల పట్ల వివక్ష చూపడం తగదని, ఈ ఏడాది బడ్జెట్లో కూడా అదే ధోరణి కొనసాగుతున్నట్లు కనిపిస్తోందని తెలిపింది. విద్యారంగ అభివృద్ధితోనే పేదలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ముడిపడి ఉందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని టీపీటీఎఫ్ కామారెడ్డి జిల్లా విభాగం డిమాండ్ చేసింది. ఈ ప్రకటనపై టీపీటీఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతలలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాసరెడ్డి సంతకాలు చేశారు.

## మహేశ్వరం మండల కేంద్రం కేసీ తండా గ్రామంలో విషాదం







### చెరువులో పడి ఇద్దరు విద్యార్థులు మృతి విద్యార్థుల తల్లిదండ్రుల పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం కేసీ తండ గ్రామనికి చెందిన జాటవత్ రమేష్, కుమారుడు "కీర్తిశేషులు" రిషి 7 సంవత్సరాలు,సామి శంకర్, కుమారుడు "కీర్తిశేషులు" బద్రీనాథ్ 8 సంవత్సరాలు నిన్న జరిగిన సంఘటనలో ఈ ఇద్దరు చిన్నారులు చెరువులో జారిపడిన మృతి చెందడంతో కేసీ తాండ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.. విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, కేసీ తాండ గ్రామం చేరుకొని చిన్నారుల మృతదేహాల పై పూలా మాలలు వేసి శోకసంద్రంలో మునిగిన మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌తోనే ఆర్థిక భద్రత: సర్పంచ్ వగ్గేల రాధ

**అక్షర విజేత, ములకలపల్లి :** పోస్టల్ శాఖ ప్రవేశపెట్టిన వివిధ బీమా పథకాలు సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తాయని, వీటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సర్పంచ్ వగ్గేల రాధ కోరారు. సోమవారం కమలాపురం లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను గ్రామ పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామీణ పేదలు ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, సుకన్య యోజన, ప్రమాద బీమా తదితర పథాకలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కమలాపురం అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్మాస్టర్ ఎన్నేటి శశి కుమార్ కోరారు

# అభ్యర్థులంతా ఐక్యంగా పని చేస్తే ఇందూర్‌లో బీజేపీ విజయం ఖాయం

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బీజేపీ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభ్యర్థులంతా ఐక్యంగా పనిచేస్తే ఇందూర్‌లో ఘన విజయం ఖాయమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా నేను ఎమ్మెల్యేగా ఇందూర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న కాలంలో నగర అభివృద్ధి కోసం సుమారు రూ.130 కోట్ల నిధులను తీసుకురావడం జరిగిందని, ఇటీవలి కాలంలో టీయూఎఫ్ఐడీసీ ద్వారా ప్రతి డివిజన్‌కు రూ.1 కోటి చొప్పున అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశానన్నారు. డివిజన్ కి కోటి రూపాయల నిధులతో సమగ్ర అభివృద్ధి పనులు జరగబోతున్నాయ న్నారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులు అభివృద్ధికి ఈ నిధులు ఉపయోగించబోతు న్నామని తెలిపారు. అలాగే మున్సిపల్ కార్పొరేషన్ నిధుల ద్వారా రూ.23 కోట్లతో నిధులు మంజూరు చేయించడం జరిగిందని, రానున్న ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పదవి ఈసారి తప్పకుండా భారతీయ జనతా పార్టీదేనని ధీమా వ్యక్తం చేసారు. ఇందూర్ నగరంలో నిర్వహించిన అన్ని సర్వేలు పూర్తిగా బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని ఈ సందర్భంగా వెల్లడించారు. ఇందూర్ ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలనకు మద్దతుగా నిలుస్తున్నారని, అందుకే "మన ఇందూర్ మన మేయర్ " అన్న నినాదం ప్రజల్లో నిజమై నిలుస్తోందని తెలిపారు. ఇది కేవలం నినాదం మాత్రమే కాదు, ఇది ఇందూర్ ప్రజల మనసులోని వాస్తవ స్వరం అని పేర్కొన్నారు. రేపటి నుండి పూర్తిస్థాయిలో ర్యాలీలు, ఇంటింటి ప్రచారం ద్వారా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని ఆయనన్నారు.

# ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సస్పెండ్

## జిల్లా కలెక్టర్ కె.హరిత

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ బి. వినోద పై వచ్చిన సమాచారంపై జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా కళాశాలను సందర్శించిన సమయంలో ప్రిన్సిపాల్ విధులకు గైర్హాజరు కావడం ప్రిన్సిపాల్ కార్యాలయ గదికి తాళం వేసి ఉందని అధ్యాపక సిబ్బంది విద్యార్థులతో విచారణ జరిపినప్పుడు ప్రిన్సిపాల్ ఈ నెల 29వ తేదీ నుండి తన చట్టబద్ధమైన విధులకు హాజరు కాలేదని ఆసిఫాబాద్‌లో లేరని తెలిసిందని ప్రధాన కార్యాలయాన్ని వదిలి వెళ్లేందుకు ప్రిన్సిపల్ ఎలాంటి ముందస్తు అనుమతి పొందలేదని తెలిపారు డిసెంబర్-2025లో విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ ఇప్పటి వరకు విద్యా తరగతులు ప్రారంభించలేదని విద్యార్థులు అధ్యాపకులచే నిర్ధారించబడిందని విద్యార్థులు అపరిశుభ్రమైన పరిస్థితుల్లో ఉంటున్నారని వారికి నాణ్యత లేని ఆహారం అందించబడుతుందని గమనించడం జరిగిందని తెలిపారు విద్యార్థులతో శుభ్రపరిచే పనులు ప్రిన్సిపాల్ వ్యక్తిగత పనులు వీధి కుక్కలు పిల్లులకు ఆహారం పెట్టడం వాటి పోషణ వంటి అంశాలపై ఒత్తిడి తెస్తున్నారని విద్యార్థులు ఫిర్యాదు చేశారని తెలిపారు విద్యార్థినుల వసతి గృహంలో సి.సి. కెమెరా అమర్చడం జరిగిందని విద్యార్థినులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు ఈ కారణంగా ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయడం జరిగిందని క్రమశిక్షణా చర్యలు ముగిసే వరకు క్రిమినల్ అభియోగాలకు సంబంధించిన అన్ని చర్యలను ముగించే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని తెలిపారు ఈ కాలంలో ప్రిన్సిపల్ బి.వినోద జిల్లా హెడ్ క్వార్టర్స్ లో ఉండాలని ముందస్తు అనుమతి పొందకుండా ప్రధాన కార్యాలయం నుండి బయటకు వెళ్లకూడదని తెలిపారు

# బిక్కనూర్ గురుకుల పాఠశాలలో మాదకద్రవ్యాలు

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం






**అక్షర విజేత కామారెడ్డి 2 :** బిక్కనూర్: తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల బిక్కనూర్‌లో సోమవారం మాదకద్రవ్యాలు, మైనర్ డ్రైవింగ్, యువత తప్పుదారులు, సామాజిక సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా పోలీస్ సూపరిండెంట్ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు, బిక్కనూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే టోల్ ఫ్రీ నంబర్ 1930ను సంప్రదించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లలో అప్రమత్తంగా ఉండాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి లక్ష్యంతో చదువుకోవాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. చిన్న కేసులు కూడా జీవితాలను నాశనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు. శేషరావు, పీసీలు ప్రభాకర్, సాయిలు మాటలు, పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రఘు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ ను సందర్శించిన డిసిపి నారాయణ రెడ్డి



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడలోని పోలింగ్ స్టేషన్ ను మహేశ్వరం జోన్ డిసిపి కె.నారాయణ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులకు పలుసూచనలు, అలాగే పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు, సీఐ మద్ది మహేందర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు. గంగాపూర్ జాతరకు కు 108 అంబులెన్స్ ఏర్పాటు




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ కలెక్టర్ మేడం మరియు డి ఎం హెచ్ ఓ సార్ సూచనలు మేరకు రెబ్బెన మండలంలోని గంగాపూర్ జాతర రోజు నుండి మూడు రోజులపాటు జరుగుతున్నటువంటి సందర్భంగా జాతరకు వచ్చేస్తున్నటువంటి భక్తుల కొరకు అత్యవసర సేవల కొరకు 108 అంబులెన్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది కావున ఈ జాతరకు విచ్చేసినటువంటి మండల ప్రజలందరూ మరియు చుట్టుపక్కల ప్రాంతాల భక్తులందరూ ఈ అత్యవసర సేవల ను వినియోగించుకోవాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో కొమురం భీం జిల్లా మేనేజర్ నరేష్ యాదవ్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నవీన్ పరశురాం మరియు పైలెట్లు విలాస్ సంతోష్ పాల్గొన్నారు

# గంగాపూర్ జాతరకు కు 108 అంబులెన్స్ ఏర్పాటు





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ ఆసిఫాబాద్ కలెక్టర్ మేడం మరియు డి ఎం హెచ్ ఓ సార్ సూచనలు మేరకు రెబ్బెన మండలంలోని గంగాపూర్ జాతర రోజు నుండి మూడు రోజులపాటు జరుగుతున్నటువంటి సందర్భంగా జాతరకు వచ్చేస్తున్నటువంటి భక్తుల కొరకు అత్యవసర సేవల కొరకు 108 అంబులెన్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది కావున ఈ జాతరకు విచ్చేసినటువంటి మండల ప్రజలందరూ మరియు చుట్టుపక్కల ప్రాంతాల భక్తులందరూ ఈ అత్యవసర సేవల ను వినియోగించుకోవాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో కొమురం భీం జిల్లా మేనేజర్ నరేష్ యాదవ్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నవీన్ పరశురాం మరియు పైలెట్లు విలాస్ సంతోష్ పాల్గొన్నారు

# ఘనంగా ' అక్షర విజేత ' క్యాలెండర్ ఆవిష్కరణ...

## ఆవిష్కరించిన సర్పంచ్ ఎస్ వెంకటేష్ మహారాజ్





**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండల కేంద్రంలో ' అక్షర విజేత తెలుగు ' దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఇవాళ అట్టహాసంగా జరిగింది. బషీరాబాద్ మండల సర్పంచ్ ఎస్, వెంకటేష్ మహారాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

**ఈ సందర్భంగా ఎస్ వెంకటేష్ మహారాజ్ మాట్లాడుతూ...**

దశాబ్దాల కాలంగా సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని సమాజానికి ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పత్రికలకు స్వేచ్ఛ చాలా ముఖ్యమని వివిధ పత్రికల్లో పనిచేసే పాత్రికేయులు సమాజానికి అద్దం పడతాయని, అక్షర విజేత నిష్పక్షపాత వార్తలతో ప్రజలకు చేరువకావడం సంతోషకరమన్నారు. నూతన సంవత్సరంలో అక్షర విజేత మరెన్నో విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, అక్షరవిజేత తాండూర్ నియోజకవర్గం ప్రతినిధి ఏం, జగదీశ్వర్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ గంజాయి తరలింపు. ఇద్దరు అరెస్ట్



**అక్షర విజేత:** తుర్కపల్లి గంజాయిని సేవించిన, అమ్మిన లేదా పండించిన వారిపై చట్టరీత్యా కఠోర చర్యలు తీసుకుంటామని తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్ స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఇద్దరు ఫోర్డ్ కారులో అక్రమ గంజాయి తరలిస్తున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో గ్రామ శివారుల సబ్‌స్టేషన్ వద్ద వాహనాలు తనిఖీ చేశారు.ఏపీ 29 ఎన్ 5858 ఫోర్డ్ కారులో 200 గ్రాముల గంజాయి లభించింది. బీబీనగర్ మండలం కొండమడుగు వద్ద కొనుగోలు చేసి తుర్కపల్లి వైపు తీసుకెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితులు చామల అఖిల్ రెడ్డి, మజోజు ప్రశాంత్‌లను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు.

# నూతన గ్రామపంచాయతీ భవననిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన ఏఈ,సర్పంచ్





**అక్షరవిజేత,రాయికోడ్:** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ఖంజమాల్ పూర్ గ్రామంలో సోమవారం ఏఈ దేవయ్య,సర్పంచ్ అవుగొండ విజయలక్ష్మి నరేష్,ఉప సర్పంచ్ చీల నాగలక్ష్మిసిద్దారెడ్డి చేతులమీదుగా నూతన గ్రామపంచాయతీ భవననిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు,గత కొంతకాలంగా అంగన్వాడీ కేంద్రంలో తాత్కాలికంగా గ్రామపంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేసి కార్యకలాపాలు నిర్వహించారు.నాయకులు,అధికారుల సమన్వయంతో నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం త్వరితగతిన పూర్తిఅయ్యేలా చర్యలు చేపట్టి పంచాయతీ కార్యకలాపాలు నూతన భవనంలో కొనసాగిస్తామని విజయలక్ష్మి నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విశ్వతేజ,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా మామిడి సంపత్




**అక్షర విజేత: చిగురుమామిడి :** చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం ఎన్నికలు సోమవారం సంఘం కార్యాలయంలో నిర్వహించారు. కులస్తులు అందరు ఏకగ్రీవంగా గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా మామిడి సంపత్ ను రెండోసారి ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం మామిడి సంపత్ ముదిరాజ్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కులబంధువులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. అదేవిదంగా కుల సంఘానికి ఎలాంటి సమస్య వచ్చిన పెద్ద చిన్న తేడా లేకుండా సమస్యల పరిష్కరణ కొరకై అనునిత్యం పనిచేస్తానని ఆయన కుల సంఘానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అది ఎవరు నిద్రాదేవి



'పండుగ అని కూడా లేదు. ఎప్పుడూ నట్టింట్లో నిద్రపోవడమేనా?' మిట్ట మధ్యాహ్నం సోఫాలో పడుకున్న నిశితతో కోపంగా అన్నాడు మిథేశ్. 'నిద్రాదేవి రమ్మన్నప్పుడు రాదు. వచ్చినప్పుడే పడుకోవాలి' అని కసిరింది నిశిత. 'ఈ మధ్య నీ వ్యవహారం ఏమీ బాలేదు' కరుగ్గా అన్నాడు మిథేశ్. 'నేనేం చేశా?' విసుగ్గా అంది నిశిత. 'సాయంత్రం మీ అమ్మవాళ్ల ఇంటికి వెళ్లి.. అక్కడే దీనిపై మాట్లాడదాం' అంటూ రూమ్‌లోకి వెళ్లి డోర్ వేసుకొన్నాడు మిథేశ్. గంట గడిచింది మిథేశ్ గదిలోంచి వణుకుతూ బయటికి వచ్చిన వంట మనిషి రాము మెట్లు దిగుతూ.. 'అమ్మగారూ.. మన మిథేశ్ బాబును ఎవరో చంపేశారు' అంటూ కేకేశాడు. దీంతో మిగతా ఇద్దరు పనివాళ్లు పరుగెత్తుకొచ్చారు. రాము అరుపులకు వెంటనే నిద్ర మేల్కొన్న నిశిత.. గదిలోకి పరిగెత్తింది. రక్తపు మడుగులో మిథేశ్ పడి ఉన్నాడు. అది చూసి హతాశురాలైంది నిశిత. అరగంటలో క్రైమ్ స్పాట్‌కు రుద్ర అండ్ టీమ్ చేరుకున్నారు. ఏం జరిగిందంటూ అందర్నీ ప్రశ్నించడం మొదలుపెట్టారు. 'ఇంట్లో మొత్తం ఎంతమంది?' నిశితను ప్రశ్నించాడు రుద్ర. 'మిథేశ్, నేను ఇంకో ముగ్గురు పనివాళ్లు' సమాధానం ఇచ్చింది. 'ఇద్దరికి ముగ్గురు పనివాళ్లా?' ఆశ్చర్యపోయాడు హెడ్‌కానిస్టేబుల్ రామస్వామి. 'మా ఇల్లు చాలా పెద్దది సార్. ఇద్దరం ఉద్యోగులమే! ఇంటిని చక్కబెట్టేవాళ్లు, వంట చేసేవాళ్లు.. ఇలా ఉండాలిగా' బదులిచ్చింది నిశిత. 'ముందుగా హత్యను ఎవరు చూశారు?' అడిగాడు రుద్ర. రాము వైపు చేయి చూపించింది నిశిత. 'నీ పేరేంటి?' ప్రశ్నించాడు రుద్ర. 'రాము సార్!' అన్నాడు.. 'ఏం చేస్తావ్?' మళ్లీ ప్రశ్నించాడు రుద్ర. 'వంటవాణ్ని సార్' అన్నాడు. 'హత్య జరిగిన సమయంలో ఏం చేస్తున్నావ్?' అని ప్రశ్నించాడు. 'సార్‌కు బ్రేక్‌ఫాస్ట్ రెడీ చేసి గదిలోకి తీసుకెళ్లా సార్.. ఇంతలో ఆయన రక్తపు మడుగులో ఉండటం చూసి భయపడిపోయా. వెంటనే కిందికి వచ్చి అమ్మగారికి చెప్పా' వణికిపోతూనే చెబుతూ ఒక్కసారిగా స్పృహకోల్పోయాడు రాము. వెంటనే అతణ్ని పక్కకు తీసుకెళ్లిన సిబ్బంది.. కాస్త మజ్జిగ అందించారు. మిథేశ్ సిటీలో ఓ పాపులర్ ఆంత్రప్రెన్యూర్ కావడంతో హత్య విషయం దుమారం రేపింది. మిథేశ్ ఇంటి చుట్టూ మీడియా ప్రతినిధులు గుమిగూడారు. అక్కడ అంతా గందరగోళంగా ఉంది. ఇదే సమయంలో అక్కడే ఉన్న పనివాళ్లు రుద్ర దగ్గరికి వచ్చారు. 'సార్.. మేం ఇంటికి వెళ్తాం' అన్నారు. 'ఎందుకు.. అంత అర్జెంట్??' ప్రశ్నించాడు రుద్ర. ఇద్దరూ మిన్నకుండిపోయారు. ఇంటికి వెళ్తామన్న ఇద్దరు పనివాళ్లు దంపతులు. భర్త సుబ్బయ్య తోటమాలిగా పనిచేస్తే.. భార్య శాంతమ్మ ఇంటిని చక్కబెడుతుంది. 'మేడమ్.. మీ భర్త హత్య జరిగిన సమయం సుమారు ఒంటిగంట. అప్పుడు మీరు ఏం చేస్తున్నారు?' నిశితను అడిగాడు రుద్ర. 'మధ్యాహ్నం నాకు నిద్రపోవడం అలవాటు. దీంతో నేను హాల్‌లో పడుకొన్నాను. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటికొచ్చిన మిథేశ్.. నాతో ఇదే విషయమై చిన్న గొడవపడ్డాడు. తర్వాత రూమ్‌లోకి వెళ్లి తలుపు వేసుకొన్నాడు. ఇలాంటి గొడవలు మాకు ఎప్పుడూ ఉండేవే. దీంతో నేనూ పడుకొన్నాను. గంట-గంటన్నర తర్వాత రాము పరుగెత్తుకొంటూ వచ్చి నన్ను నిద్రలేపాడు. అయ్యగారు చనిపోయారంటూ బోరుమన్నాడ'ని చెప్తూపోయింది నిశిత. 'మీకు ఎవరైనా శత్రువులు ఉన్నారా?' అని రుద్ర అడిగిన ప్రశ్నకు లేరంటూ తలూపింది నిశిత. 'పనివాళ్లు ఎంతకాలంగా ఇక్కడ పనిచేస్తున్నారు?' అడిగాడు. సుమారు ఐదేండ్లుగా అంటూ బదులిచ్చింది. వాళ్లను కూడా ఇంటరాగేషన్ చేయడానికి రుద్ర వెళ్తుండగా.. 'సార్.. వాళ్ల మీద నాకు ఎలాంటి అనుమానం లేదు. ఎందుకంటే ఒంటిగంట సమయంలో శాంతమ్మ స్టోర్ రూమ్‌లో పాత సామాను సర్దుతున్నది. సుబ్బయ్య మొక్కల పని చూస్తున్నాడు' చెప్పింది నిశిత. 'మరి.. రాము?' సూటిగా ప్రశ్నించాడు రుద్ర. 'వాడు.. వంట వండుతున్నాడు' బదులిచ్చింది. నిశిత చెప్పింది నిజమేనన్నట్టు పనివాళ్లు ఇద్దరు తలూపారు. ఇంతలో రాముకు మెలకువ వచ్చింది. హత్య జరిగిన సమయంలో ఏం చేస్తున్నావంటూ అప్పుడే లేచిన రామును రుద్ర ప్రశ్నించాడు. వంట చేస్తున్నట్టు బదులిచ్చాడు. గదిలో ఎలాంటి క్లూస్ దొరకలేదని ఫోరెన్సిక్ టీమ్ చెప్పింది. 'సార్.. ఇది హై ప్రొఫైల్ కేసు. త్వరగా సాల్వ్ చేయాలి' అంటూ రామస్వామి అంటుండగానే.. 'ఇది హైప్రొఫైల్ కేసు.. నిజమే బాబాయ్.. అయితే, లో ఐక్యూతో నేరస్తులు ఇంత త్వరగా దొరుకుతారని అనుకోలేదు' అంటూ రుద్ర నవ్వాడు. ఏమీ అర్థం కాలేదన్నట్టు రామస్వామి విస్తుపోయాడు. ఇంతలో లేడీ కానిస్టేబుల్ నిశితను తమదైన శైలితో విచారించడంతో అసలు విషయాన్ని మొత్తం చెప్పేసింది. అంతకుముందే రాముకు కూడా ఇదే ట్రీట్‌మెంట్ ఇవ్వడంతో.. నిశిత, తాను కలిసే మిథేశ్‌ను హత్య చేసినట్టు ఒప్పేసుకొన్నాడు. ఇంతకీ, మిథేశ్‌ను నిశిత-రాము కలిసి హత్య చేశారని రుద్ర ఎలా కనిపెట్టినట్టు?

### అది ఎవరు?

మిథేశ్ హత్య జరిగిన సమయం మధ్యాహ్నం ఒంటిగంట. ఆ సమయంలో ఎవరైనా లంచ్ చేస్తారు. అయితే, మిథేశ్‌కు బ్రేక్‌ఫాస్ట్ ఇవ్వడానికి వెళ్లానని రాము అబద్ధం చెప్పి రుద్రకు అనుమానం కలిగించాడు. మరోవైపు, మిథేశ్ హత్య జరిగిన సమయంలో తాను పడుకొన్నానని, రాము వచ్చి పిలిస్తేనే తనకు మెలకువ వచ్చిందన్న నిశిత.. హత్య సమయంలో పనిమనుషులు ఎవరేం చేస్తున్నారో కరెక్ట్‌గా చెప్పింది. అంటే, ఆమె నిద్రపోవడం అబద్ధమని తేలింది. కాగా, భార్య-భర్తలైన పనివాళ్లు సుబ్బయ్యకు, శాంతమ్మకు అనుమానం రాకుండా రాము, నిశిత కలిసే ఈ హత్య చేశారని, రాముతో తనకున్న అక్రమ సంబంధాన్ని కనిపెట్టిన మిథేశ్ ఎక్కడ దాన్ని బయటపెడతాడోనన్న భయంతో నిశిత ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్టు విచారణలో తేలింది.

# మారిన ఫాస్టాగ్ రూల్స్.. ఈ తప్పు చేశారంటే చాలు మీ డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్.. జాగ్రత్త!



కేంద్ర ప్రభుత్వం ఫాస్టాగ్ నియమాలలో మార్పులు చేస్తోంది. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై మరింత కఠినంగా వ్యవహరిస్తోంది. కొత్త కొత్త నిబంధనలు అమలు చేస్తోంది. ఒక చిన్న పొరపాటు చేసినా ఏకంగా డ్రైవింగ్ లైసెన్స్ ను సస్పెండ్ చేసే నియమాలను మార్చింది. అలాగే.. దేశ రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రభుత్వం టోల్‌లు, ట్రాఫిక్ నియమాలు, వ్యవస్థలో గణనీయమైన మార్పులను అమలు చేస్తోంది. ఈ కీలక నియమాలలో చాలా వరకు ఫిబ్రవరి 1, 2026 నుండి అమల్లోకి వస్తాయి. కొత్త నియమాలు ట్రాఫిక్ ఉల్లంఘనలు, టోల్ బకాయిలకు సంబంధించి నియమాలను ప్రభుత్వం మరింత కఠినతరం చేస్తోంది. అయితే అవి ఖీూఙఖుస్త్ర వినియోగదారులకు కొంత ఉపశమనం కూడా ఇస్తాయి. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI) ప్రకారం, వినియోగదారులకు ఫిబ్రవరి 1, 2026న లేదా ఆ తర్వాత జారీ చేసిన కొత్త ఖీూఙఖుస్త్రం కోసం అవసరం లేదు. ముఖ్యంగా, కార్లు, జీపులు, వ్యాన్లు వంటి ప్రైవేట్ వాహనాలకు »»Know your vehicle (KYV)µ' ప్రక్రియ నిలిపివేసింది. అయితే ఇంకో విషయంలో కూడా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వం ఇప్పుడు టోల్ బకాయిలపై కఠినమైన వైఖరిని తీసుకుంటోంది. ఒక వాహనం టోల్ ప్లాజా వద్దకు రాగానే ఆటోమేటిక్‌గా ఫాస్టాగ్ నుంచి టోల్ ఛార్జీలు కట్ అవుతాయి. కానీ కొన్ని సందర్భాలలో సాంకేతిక సమస్య తలెత్తి టోల్ ఛార్జీ కట్ కాకుండా పెండింగ్‌లో చూపిస్తుంది. అలాంటి సమయంలో మీరు టోల్ ఛార్జీ బకాయి ఉన్నట్లే. ఈ వివరాలు కూడా ప్రభుత్వ రికార్డులలో నమోదు అవుతాయి. బకాయి ఉన్న సందర్భంలో వాహన యజమానికి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ జారీ చేయరు. అంటే మీరు ఎవరికైనా వాహనం అమ్ముతున్నప్పుడు మీకు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్‌ను జారీ చేయరని అర్థం. అప్పుడు వాహనం విక్రయించేటప్పుడు ఇబ్బందులు తలెత్తవచ్చు. అందుకు మీ వాహనంపై ఏదైనా బకాయిలు ఉన్నట్లయితే వాటిని క్లియర్ చేయడం ముఖ్యం. చీూజ పొందకపోవడం వాహన యజమానిపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అటువంటి పరిస్థితిలో వాహనాన్ని అమ్మడం అసాధ్యం, లేదా వాహనాన్ని వేరే రాష్ట్రంలో నమోదు చేయడం కూడా సాధ్యం కాదు. బకాయి ఉన్న టోల్‌ల కారణంగా వాహనం ఫిట్‌నెస్ సర్టిఫికేట్ కూడా తిరస్కరించవచ్చు. అలాగే ట్రక్కులకు జాతీయ అనుమతి లభించదు. ప్రభుత్వం చీూజకి సంబంధించిన ఫారం 28ని కూడా సవరించింది. వాహన యజమానులు ఇప్పుడు ఈ ఫారంలో తమ వాహనంపై ఎటువంటి టోల్ చెల్లించాల్సిన అవసరం లేదని స్వయంగా ప్రకటించుకోవాలి. తప్పుడు సమాచారం అందించినందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. టోల్‌తో పాటు ట్రాఫిక్ ఉల్లంఘనలపై కూడా కఠినమైన చర్యలు అమలు చేస్తోంది. మంత్రిత్వ శాఖ తాజా నోటిఫికేషన్ ప్రకారం, ఒక వాహనదారుడు ఒక సంవత్సరంలో ఐదు లేదా అంతకంటే ఎక్కువ సార్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే అతని డ్రైవింగ్ లైసెన్స్‌ను సస్పెండ్ చేయవచ్చు. ఆర్టీవో, ఋూ లకు డ్రైవింగ్ లైసెన్స్‌లను సస్పెండ్ చేసే హక్కు ఉంటుంది.

# మ్యూచువల్ ఫండ్ ఆదాయంపై కీలక మార్పులు.. ఏప్రిల్ నుంచి అమలు!




దీబస్త్రవ్ 2026: బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ నియమాన్ని పూర్తిగా తొలగించాలని ప్రతిపాదించింది. కొత్త నియమం ప్రకారం, డివిడెండ్‌లు లేదా మ్యూచువల్ ఫండ్ యూనిట్ల నుండి వచ్చే ఆదాయంపై ఏదైనా వడ్డీ ఖర్చు తగ్గింపు ఉండదు. ఈ మార్పు పెట్టుబడిదారుల పన్ను భారాన్ని.. మీరు మ్యూచువల్ ఫండ్స్ లేదా షేర్ల నుండి డివిడెండ్ సంపాదిస్తే ఈ వార్త మీకు ముఖ్యమైనది. బడ్జెట్ 2026లో ప్రభుత్వం పన్ను నియమాలలో ఒక పెద్ద మార్పును ప్రతిపాదించింది. ఇప్పుడు వడ్డీ ఖర్చులు డివిడెండ్‌లు, మ్యూచువల్ ఫండ్ యూనిట్ల నుండి వచ్చే ఆదాయంపై తగ్గింపునకు అర్హత ఉండదు. గతంలో ఈ ఆదాయంపై పరిమిత మినహాయింపు అందుబాటులో ఉండేది. కొత్త నియమం ఏప్రిల్ 1, 2026 నుండి అమల్లోకి వస్తుంది. షేర్లపై లభించే డివిడెండ్ ఆదాయం లేదా మ్యూచువల్ ఫండ్స్ యూనిట్ల నుంచి లభించిన ఆదాయానికి సంబంధించి ఏదైనా వడ్డీ వ్యయంపై పన్ను మినహాయింపును రద్దు చేయాలని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ఈ ఏప్రిల్ నుంచి అమలులోకి రానున్న కొత్త ఆదాయం పన్ను చట్టం 2025లో ఈ మార్పు భాగం కానుంది. ప్రస్తుతం ఈ రెండు ఆదాయాల్లో 20 శాతం వరకు వడ్డీ వ్యయం కింద మినహాయించుకునే వెసులుబాటు ఉంది. తాజా మార్పుతో అప్పు చేసి షేర్లు లేదా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టేవారిపై పన్ను భారం పెరగనుంది. ఈ నియమం రుణాలు తీసుకోవడం ద్వారా మ్యూచువల్ ఫండ్స్, షేర్లను కొనుగోలు చేసే పెట్టుబడిదారులను నేరుగా ప్రభావితం చేస్తుంది.

**ముందు నియమం ఏమిటి?**

ఇప్పటివరకు డివిడెండ్ లేదా మ్యూచువల్ ఫండ్ ఆదాయంపై వడ్డీ ఖర్చులను ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 93 కింద మినహాయించేవారు. ఈ తగ్గింపు మొత్తం ఆదాయంలో కొంత భాగానికి పరిమితం చేశారు. ఒక పెట్టుబడిదారుడు వడ్డీ చెల్లించడం ద్వారా డబ్బు తీసుకొని డివిడెండ్‌లను పొందినట్లయితే వారు పాక్షిక మినహాయింపును పొందవచ్చు. ఇది పన్ను భారాన్ని కొంతవరకు తగ్గించింది. పాత నిబంధనల ప్రకారం, డివిడెండ్ లేదా మ్యూచువల్ ఫండ్ ఆదాయంలో 20% వరకు వడ్డీ ఖర్చు తగ్గింపులు అందుబాటులో ఉండేవి. ఉదాహరణకు ఎవరైనా రనూ.100,000 డివిడెండ్ పొంది వడ్డీ ఖర్చు రూ.25,000 ఉంటే, రూ.20,000 వరకు తగ్గింపు అనుమతి ఉండేది.

**బడ్జెట్ 2026 లో ఏం మారింది:**

2026 బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ నియమాన్ని పూర్తిగా తొలగించాలని ప్రతిపాదించింది. కొత్త నియమం ప్రకారం, డివిడెండ్‌లు లేదా మ్యూచువల్ ఫండ్ యూనిట్ల నుండి వచ్చే ఆదాయంపై ఏదైనా వడ్డీ ఖర్చు తగ్గింపు ఉండదు. ఈ మార్పు పెట్టుబడిదారుల పన్ను భారాన్ని పెంచుతుంది. ఇది ముఖ్యంగా రుణాలతో పెట్టుబడి పెట్టే వారిపై ప్రభావం చూపుతుంది. వారు ఇప్పుడు డివిడెండ్‌లు లేదా మ్యూచువల్ ఫండ్ ఆదాయంపై పూర్తి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. దీని కోసం వారి పన్ను ప్రణాళిక వ్యూహాలలో కూడా మార్పులు అవసరం.

# వెండి ధర రూ.2 లక్షలలోపు దిగి రానుందా? నిపుణులు ఏమంటున్నారు?

వెండి ధరలు భారీగా పతనం అవుతున్నాయి. రికార్డు స్థాయిలో పడిపోతున్నాయి. ఫ్యూచర్స్ మార్కెట్ అయిన మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో వెండి గరిష్టాన్ని తాకింది. కేవలం నాలుగు రోజుల్లోనే వెండి ధరలు భారీ స్థాయిలో దిగి వచ్చాయి. ఏకంగా రూ.46 శాతం వరకు.. జనవరి 29న దేశ ఫ్యూచర్స్ మార్కెట్ అయిన మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో వెండి గరిష్టాన్ని తాకింది. మధ్యాహ్నం నాటికి, వెండి ధరలు రూ.4.20 లక్షల రికార్డు స్థాయికి చేరుకున్నాయి. కానీ కేవలం 70 నుండి 80 గంటల్లోనే వెండి ధరలు తగ్గుముఖం పట్టింది. నాలుగు రోజుల్లోనే వెండి ధరలు ఇప్పటికే 46 శాతం తగ్గాయి. ఈ తగ్గుదల 1980లో అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధరలు నాటకీయంగా కుప్పకూలిన రికార్డును అధిగమించింది. అప్పుడు వెండి ధరలు కేవలం ఐదు నెలల్లో గరిష్ట స్థాయి నుండి 70% పడిపోయాయి. కొన్ని రోజుల్లోనే అవి 46% కంటే ఎక్కువ తగ్గాయి. 1980లో ఇంత తగ్గుదల ఎప్పుడూ కనిపించలేదు. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే వెండి ధరలు ఇంకా ఎంత వరకు తగ్గుతాయని. 1980లో లాగా వెండి ధరలు 70% తగ్గుదల ఉంటుందా? అలా జరిగితే వెండి ధరలు రూ.1.25 లక్షలకు తగ్గే అవకాశం ఉంది. అయితే ఇది చాలా అసంభవం. వెండి ధరలు రూ.2 లక్షల కంటే తక్కువగా తగ్గవచ్చని నిపుణులు భావిస్తున్నారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. మొదటి ప్రధాన కారణం బంగారం-వెండి నిష్పత్తి పెరుగుదల. రెండవది వడ్డీ రేట్లను తగ్గించడంలో ఫెడరల్ రిజర్వ్ వైఫల్యం. వడ్డీ రేటు తగ్గింపు కోసం సాధారణ ప్రజలు చాలా కాలం వేచి ఉండాల్సి రావచ్చని ఫెడరల్ రిజర్వ్ సమావేశం సూచించింది. డాలర్ ఇండెక్స్ పెరుగుదల కూడా ఒక ముఖ్యమైన అంశం. భౌగోళిక-ఆర్థిక ఉద్రిక్తతల సడలింపు కూడా ఒక ముఖ్యమైన అంశం. రాబోయే కొద్ది రోజుల్లో వెండి ధరలు ఏ స్థాయికి చేరుకుంటాయో తెలుసుకుందాం.

**వెండి దాని గరిష్ట స్థాయి నుండి 46% పడిపోయింది:**

సోమవారం వెండి ధరలు దేశ ఫ్యూచర్స్ మార్కెట్ అయిన మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో గరిష్ట స్థాయి నుండి 46 శాతానికి పైగా తగ్గాయి. డేటా ప్రకారం, జనవరి 29న వెండి ధరలు కిలోగ్రాముకు రూ.4.20 లక్షలను దాటాయి. అప్పటి నుండి వెండి ధరలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. సోమవారం ట్రేడింగ్ సెషన్‌లో వెండి ధరలు




రూ.2,25,805 కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. అంటే వెండి ధరలు నాలుగు రోజుల్లోపు 46 శాతానికి పైగా తగ్గాయి. 1980 నుండి వెండి ధరల్లో ఇంతటి తగ్గుదల ఎప్పుడూ కనిపించలేదని నిపుణులు చెబుతున్నారు.

**70 నుంచి 80 గంటల్లో వెండి దాదాపు రూ.2 లక్షలు తగ్గింది:**

గత 70 నుండి 80 గంటల్లో వెండి ధర సుమారు రూ.2 లక్షలు తగ్గింది. వెండి ధరలు రూ.4.20 లక్షలకు చేరుకుని ఇప్పుడు రూ.2.25 లక్షల చుట్టూ ఉన్నాయి. అంటే వెండి ధరలు రూ.1.94 లక్షలు తగ్గాయి. అంటే గరిష్ట స్థాయికి చేరుకున్నప్పటి నుండి వెండి ధరలు ప్రతి గంటకు రూ.2,400 తగ్గాయి. ఇది వెండి పెట్టుబడిదారులను మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులను కూడా ఆశ్చర్యపరుస్తుంది. రాబోయే రోజుల్లో వెండి ధరలు మరింత తగ్గుదల చూడవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

**వెండి ప్రస్తుత స్థితి ఏమిటి?**

మధ్యాహ్నం 1:45 గంటలకు వెండి ధరలు తగ్గుతున్నాయి. డేటా ప్రకారం రూ.32,342 తగ్గుదల తర్వాత ధర రూ.2,35,339కి చేరుకుంది. ఉదయం వెండి ధరలు రూ.2,67,501 వద్ద ప్రారంభమయ్యాయి. ఆదివారం ప్రత్యేక ట్రేడింగ్ సమయంలో ధర రూ.2,65,652 వద్ద ముగిసింది. వెండి ధరలు తగ్గుతూనే ఉంటాయని, ధరలు రూ.2 లక్షల కంటే దిగువన రావచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**వెండి ధర రూ.2 లక్షల దిగువకు తగ్గుతుందా?**

మంగళవారం వెండి ధరలు రూ.25,000 తగ్గితే, ధరలు రూ.2 లక్షల కంటే తక్కువగా పడిపోవచ్చు. వెండి ధరల్లో ఈ తగ్గుదల గత 50 ఏళ్లలో నమోదైన రికార్డులను బద్దలు కొట్టవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

# ఓ సామాన్య వ్యక్తి రూ. 50 లక్షల ఇంటిని కొనడం సాధ్యమేనా.? అసలు ఎంత జీతం సంపాదించాలంటే



సామాన్య వ్యక్తికి రూ. 50 లక్షల ఇల్లు కొనడం సవాలు. ఈఎంఐ కచ్చితంగా జీతంలో 30 శాతం మించకూడదు. మరి అసలు ఎంత జీతం ఉంటే.. మనం రిలాక్స్‌గా ఇల్లు కొనుగోలు చేయగలం. ఆ విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందామా.. ఓ సారి లుక్కేయండి మరి. సాధారణంగా ఓ సామాన్య వ్యక్తికి ఇల్లు కొనడం అనేది తన జీవితకాలం కల. ఆ కలను నెరవేర్చుకునేందుకు కొందరు తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటూ ఉంటారు. ఒకవేళ ఓ వ్యక్తి రూ. 80 వేలు ప్రతీ నెలా సంపాదిస్తుంటే.. అతడు రూ. 50 లక్షల ఇల్లు కొనుగోలు చేయగలడా.? హోం లోన్ ఈఎంఐ అనేది కచ్చితంగా జీతంలో 30 శాతం మించకూడదు. రూ. 40 లక్షల గృహ రుణానికి(రూ.50 లక్షల ఇంటిపై రూ. 10 లక్షల డౌన్‌పేమెంట్ తర్వాత) సుమారు రూ. 30,000 నుంచి రూ. 35,000 వరకు ఈఎంఐ అవుతుంది. మరి ఇంతటి మొత్తాన్ని మనం హ్యాపీగా భరించాలంటే కచ్చితంగా నెల జీతం రూ. 1.20 లక్షలు ఉండాలి. రూ. 80 వేలు జీతం ఉన్న వ్యక్తి.. ఇంతటి స్థాయిలో ఇల్లు కొనాలంటే.. ఆర్థిక ఒత్తిడి తప్పదు. ఇంటిని కొనుగోలు చేయాలనే తొందరలో లోన్స్ తీసుకోవద్దని.. 25 నుంచి 30 సంవత్సరాల పాటు రుణ భారం మోయడం కష్టంతో కూడుకున్న పని అని బిజినెస్ నిపుణులు అంటున్నారు. దీనికి బదులుగా పాసివ్ ఇన్‌కమ్‌పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఉదాహరణకు, రూ. 50 లక్షలను 1 శాతం వడ్డీకి పెట్టుబడి పెడితే నెలకు రూ. 50,000 పాసివ్ ఇన్‌కమ్ వస్తుంది. ఈ ఆదాయం ఇంటి ఈఎంఐ లేదా అద్దెను సులభంగా కవర్ చేస్తుంది. ఉద్యోగం కోల్పోయినా ఆర్థిక భద్రతను అందిస్తుంది. మొదటిగా ఎస్ఐపీలు స్టార్ట్ చేస్తే మంచిదని అంటున్నారు.

# రైతులకు అలర్ట్.. పీఎం కిసాన్ 22వ విడత వచ్చేది అప్పుడేనా..?



కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. అందులో పీఎం కిసాన్ స్కీమ్ ఒకటి. ఇప్పటి వరకు రైతులు 21వ విడత డబ్బులు అందుకున్నారు. ఇప్పుడు 22వ విడత రావాల్సి ఉంది.. దేశంలోని రైతులను ఆర్థికంగా సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనను అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా లక్షలాది మంది రైతులు సాయం పొందుతున్నారు. ఈ పథకం కింద అర్హత కలిగిన రైతులు సంవత్సరానికి రూ.6,000 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి సహాయం అందుకుంటున్నారు. దీనిని మూడు సమాన వాయిదాలలో రైతు ఖాతాల్లో జమ చేస్తోంది కేంద్రం రూ.2 వేల చొప్పున జమ చేస్తోంది. ఇప్పటివరకు మొత్తం 21 వాయిదాలు విడుదల అయ్యాయి. ఇప్పుడు 22వ విడత కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. అయితే 22వ విడత ఫిబ్రవరి నెల చివరలో వచ్చే అవకాశం ఉందని సమాచారం. దీనిపై ప్రభుత్వం నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. నివేదిక ద్వారా అందుతున్న సమాచారం మాత్రమే. అయితే కేంద్రం ఎప్పుడు కూడా ముందస్తుగా ప్రకటన చేయలేదు. అయితే ఈ డబ్బులు అందాలంటే మీ కేవైసీ వివరాలను అప్‌డేట్ చేసి ఉండటం చాలా ముఖ్యం. లేకుంటే మీ వాయిదా నిలిచిపోయే అవకాశం ఉందని గుర్తించుకోండి. మీరు మీ ఇంటి నుండే కిసాన్ యోజన కింద మీ స్థితిని తనిఖీ చేయవచ్చు. దీని కోసం ముందుగా అధికారిక వెబ్‌సైట్ జూఎెఱఖఅ.స్త్రశీజ.ఱఅ ని ఓపెన్ చేయండి. హోమ్ పేజీలో "ఖఅశీష్‌శీబతీ ర్‌ఘబం"ను ఎంపికపై క్లిక్ చేయండి. ఇక్కడ మీరు మీ రిజిస్ట్రేషన్ నంబర్‌ను నమోదు చేయాలి. మీకు మీ రిజిస్ట్రేషన్ నంబర్ గుర్తులేకపోతే, "మీ రిజిస్ట్రేషన్ నంబర్ తెలుసుకోండి" అనే ఆప్షన్‌పై క్లిక్ చేయడం ద్వారా మీ మొబైల్ నంబర్ లేదా ఆధార్ నంబర్‌ను ఉపయోగించి మీరు దానిని కనుగొనవచ్చు. తరువాత స్క్రీన్‌పై క్యాప్చా కోడ్‌ను నమోదు చేసి వివరాలను పొందండిపై క్లిక్ చేయండి. కొన్ని సెకన్లలో మీరు పూర్తి సమాచారాన్ని అందుకుంటారు. ఇది మీ ప్రొఫైల్ అప్‌డేట్ అయ్యిందా? లేదా, మీ తదుపరి వాయిదాను స్వీకరించడంలో మీకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని నిర్ణయించడంలో మీకు సహాయపడుతుంది. ఇప్పుడు రైతులు 22వ విడతపై దృష్టి సారించారు. వాయిదా విడుదలయ్యే ముందు మీ రికార్డులు పూర్తిగా ఖచ్చితమైనవని నిర్ధారించుకోవడం చాలా ముఖ్యం. కొన్నిసార్లు ఒక చిన్న పొరపాటు కూడా మీ డబ్బును అందుకోవడంలో ఆలస్యం కావచ్చు.

## బంగారం ధరలపై షాకింగ్ న్యూస్..

# ఇదే గోల్డెన్ ఛాన్స్.. మిస్సవ్వకండి



బంగారం, వెండి ధరల పెరుగుదలకు ఒక్కసారిగా బ్రేక్ పడింది. ధరలు ఉన్నట్లుండి క్రాష్ అవుతున్నాయి. కొద్దిరోజులుగా పసిడి ధరలు భారీగా పతనమవుతున్నాయి. ఈ క్రమంలో రాబోయే రోజుల్లో ఇదే బాట పడతాయా.. లేదా మళ్లీ పెరుగుతాయా అనే కన్‌ఫ్యూజన్ అందరిలోనూ నెలకొంది. బంగారం, వెండి ధరలు క్రాష్ అవుతున్నాయి. రోజురోజుకి పడిపోతున్నాయి. మొన్నటివరకు ధరలు భారీగా పెరగ్గా.. గత మూడు రోజులుగా భారీగా డౌన్ అవుతున్నాయి. కేంద్ర బడ్జెట్‌తో పాటు అంతర్జాతీయ పరిస్థితులు బంగారం ధరల పెరుగుదలకు బ్రేక్ పడటానికి కారణాలుగా తెలుస్తున్నాయి. బడ్జెట్ ప్రకటన క్రమంలో షేర్ మార్కెట్లు కుప్పకూలగా.. పసిడి ధరలు కూడా పతనమవుతున్నాయి. బడ్జెట్ ప్రకటన తర్వాత గోల్డ్, సిల్వర్ ధరలు మరింతగా దిగజారిపోతున్నాయి. బంగారం ధరల్లో ఊహించని మార్పులతో అందరిలోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. నష్టపోకుండా ఉండేందుకు కొంతమంది ఇన్వెస్టర్లు బంగారాన్ని విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో బంగారం ధరల పతనంపై ప్రముఖ ఇన్వెస్టర్, రిచ్ డాడ్ పూర్ డాడ్ బుక్ రచయిత రాబర్ట్ కియోసాకి కీలక వ్యాఖ్యలు చేశారు.

**నేను కొనుగోలు చేస్తున్నా**

"ధరలు తగ్గినప్పుడే బంగారం, వెండి కొనుగోలు చేయాలి. ధరలు పెరిగినప్పుడు లాభాలు వస్తాయి. నేను బంగారం, సిల్వర్, బిట్ కాయిన్ కొనడానికి సిద్దంగా ఉన్నా. మీరు ఏం చేయబోతున్నారు" అంటూ కియోసాకి చేసిన ట్వీట్ ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఈ సందర్భంగా ధనికులు, పేదల ఆలోచనలు వేర్వేరుగా ఎలా ఉంటాయనేది ఆయన వివరించారు. పేదలు ధరలు పడిపోయినప్పుడు భయంతో అమ్మేసుకుంటారని, కానీ ధనికులు ఇప్పుడు కొనుగోలు చేసి ధరలు పెరిగిన తర్వాత లాభపడతారని వ్యాఖ్యానించారు. ధనికులు నష్టాల్లో లాభాలను చూస్తారని, పేదలు భయాన్ని చూస్తారని తెలిపారు. మార్కెట్ పెరిగినప్పుడు కొనడం కాదని, తక్కువగా ఉన్నప్పుడు ధైర్యంతో కొనుగోలు చేయడం మంచి ఆలోచన అని సూచించారు. మన ఆలోచనలు మారితేనే మన భవిష్యత్ మారుతుందని రాబర్ట్ కియోసాకి పేర్కొన్నారు.

**ఇదే గొప్ప ఛాన్స్**

భవిష్యత్తులో పెరిగే ఆస్తులను అంచనా వేసి ధనవంతులు కొనుగోలు చేస్తారని, మధ్యలో క్రాష్ అయినా భయపడరని కియోసాకి తెలిపారు. తెలివిగా పెట్టుబడులు పెట్టి దీర్ఘకాలంలో లాభాలు పొందుతారన్నారు. బంగారం, వెండి ధరలు పడిపోవడం కూడా అలాంటిదేనని అభిప్రాయపడ్డారు. కొంతమందికి ఇది నష్టమైనా, మరికొంతమందికి ఇది గొప్ప ఛాన్స్ అని రాబర్ట్ కియోసాకి తన ఎక్స్‌లో పేర్కొన్నారు. కాగా కియోసాకి ఇన్వెస్ట్‌మెంట్స్‌కు సంబంధించి ట్విట్టర్‌లో తన అభిప్రాయాలను వెల్లడిస్తూ ఉంటారు. బంగారం ధరలు, డాలర్ బలహీనపడటం వంటి వాటిపై ఎప్పటిప్పుడు తన అభిప్రాయాలను పంచుకుంటూ ఉంటారు. భవిష్యత్తులో పసిడి ధరలు మరింత పెరుగుతాయంటూ ఆయన చెబుతూ వస్తోన్నారు. తాను బంగారం, వెండిపై మరిన్ని పెట్టుబడులు పెడుతున్నట్లు చెబుతున్నారు. వీటిపై పెట్టుబడులు పెట్టాలని సూచిస్తూ వస్తున్నారు. దీంతో రాబర్ట్ కియోసాకి సూచనలను చాలామంది పాటిస్తున్నారు. ఆయన చేసే ట్వీట్లను అందరూ ఫాలో అవుతూ పెట్టుబడి సలహాలు పొందుతున్నారు.

## కేవలం రూ.300కే గ్యాస్ సిలిండర్..

## ఈ ఒక్క పని చేస్తే చాలు.. అందరూ పొందే అవకాశం



ప్రముఖ ఆయిల్ కంపెనీ బీపీసీఎల్ కొత్త తరహా గ్యాస్ సిలిండర్లను మార్కెట్లోకి తెచ్చింది. ఈ ప్లాస్టిక్ సిలిండర్ల బరువు చాలా తక్కువగా ఉంటుంది. ప్రస్తుతం గోవాలో వీటిని లాంచ్ చేయగా.. త్వరలో హైదరాబాద్, చెన్నై, బెంగళూరుతో పాటు దేశవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురానుంది. గ్యాస్ సిలిండర్ల రూపం భవిష్యత్తులో పూర్తిగా మారనుంది. ఇప్పటివరకు ఎల్పీజీ సిలిండర్లు అనగానే ఎరుపు రంగులో ఉండే ఇనుముతో తయారుచేసినవే మనకు గుర్తొచ్చాయి. పాతపడిపోయి, తప్పుబట్టి, మట్టి కొట్టుకుపోయి పోయి కనిపిస్తున్నాయి. ఇనుముతో తయారుచేసినవి కావడంతో ఈ గ్యాస్ సిలిండర్లు బాగా బరువుగా ఉంటాయి. వీటిని పక్కకి కదిలించాలన్నా లేదా పైకి ఎత్తి పట్టుకోవాలన్నా బరువుగా ఉండటం వల్ల కష్టమవుతుంది. కానీ గ్యాస్ సిలిండర్ల రూపంలో సరికొత్త విప్లవం త్వరలో రాబోతుంది. ఇక నుంచి అత్యంత తేలికగా ఉండే గ్యాస్ సిలిండర్లు రాబోతున్నాయి. అతి తక్కువ బరువు ఉండటంతో పాటు లుక్‌లో ఆకర్షణీయంగా ఉంటాయి. వీటిని మోడ్రన్ గ్యాస్ సిలిండర్లుగా పిలుస్తున్నారు.

**కంపోజిట్ ప్లాస్టిక్ సిలిండర్**

మార్కెట్లోకి కొత్త సిలిండర్లు వచ్చేశాయి. హై డెన్సిటీ పాలిథిలిన్ అనే మోడ్రన్ మెటీరియల్‌తో తయారుచేసిన కొత్త రకం సిలిండర్లను ప్రముఖ గ్యాస్ సరఫరా సంస్థ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ప్రవేశపెట్టింది. భారత్ గ్యాస్ లైట్ పేరుతో వీటిని మార్కెట్లోకి లాంచ్ చేసింది. ఇవి గ్యాస్ ఫుల్‌గా నింపినా చాలా తక్కువ బరువుతో ఉంటాయి. గ్యాస్ నిండుగా నింపినా సరే ఈ సిలిండర్ బరువు కేవలం 15.9 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇనుప సిలిండర్లతో పోలిస్తే వీటి బరువు సగానికి సగం తగ్గిపోతుంది. అలాగే గ్యాస్ సేఫ్టీ పరంగా ఇందులో అనేక ఫీచర్లు ఉన్నాయి. గ్యాస్ లీకైనా వెంటనే పేలిపోయే అవకాశం తక్కువగా ఉంటుంది. ఈ గ్యాస్ సిలిండర్ నెమ్మదిగా లీక్ అవ్వడం వల్ల ప్రెజర్ ఎక్కువగా ఉండదు.

**కేవలం రూ.300కే కొత్త సిలిండర్**

పాత ఇనుప గ్యాస్ సిలిండర్లు 80 కిలోల ప్రెజర్ తట్టుకుంటాయి. కానీ ఈ కొత్త సిలిండర్లు 120 కిలోల ప్రెజర్ వరకు తట్టుకుంటాయి. ఇక సిలిండర్లు బ్లూ, ఎల్లో కలర్ రంగుల్లో ఉంటాయి. ఇక ఇందులో మరో మరోక ప్రత్యేకత ఏంటి అంటే.. గ్యాస్ లెవల్ ఎంత ఉందో సులువుగా చూసుకోవచ్చు. ఈ సిలిండర్‌కు ఒక కిటికీ లాంటిది ఉంటుంది. దాని నుంచి గ్యాస్ లెవల్ చెక్ చేసుకోవచ్చు. ఇక ఇనుప సిలిండర్లు వెంటనే తప్పు పట్టి పోతాయి. కానీ ఇవి ప్లాస్టిక్‌తో తయారు చేసినవి కావడంతో మరకలు, తుప్పు వంటి సమస్య ఉండనే ఉండదు. ఈ కొత్త సిలిండర్ అసలు ధర రూ.3,350గా ఉంది. ఈ కొత్తది తీసుకోవాలంటే కేవలం రూ.300 మాత్రమే బీపీసీఎల్ వసూలు చేస్తోంది.

